E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ   డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 139 (కాంప్లిమెంటరీ కాపీ)   25-3 - 2024   పేజీలు : 14

Digital Edition

# చెక్ పోస్ట్ లో అక్రమ వసూళ్లు



- వసూళ్ల కు అడ్డా గా పాల్వంచ చెక్ పోస్ట్ అధికారులు
- చెకింగ్ కి నోచుకోని చెక్ పోస్ట్?
- ఆపరేషన్ 2 ఆర్టిఏ చెక్ పోస్ట్ పాల్వంచ ?
- శ్రీరామదాసు చిత్రంలో మంచూగడ్డని తలపిస్తున్న పాల్వంచ చెక్ పోస్ట్ వసూళ్ళ పర్వం ?

( చెక్ పోస్ట్ ల "వసూళ్లు" పూర్తి అధకారాలతో " న్యూస్ తెలంగాణ" లో వరుస సంచలనాత్మక కథనాలు )

స్టేట్ బ్యూరో, మార్చి 24 (న్యూస్ తెలంగాణ) :- పాల్వంచ చెక్ పోస్ట్ లో రోజురోజుకి వెలుగులోకి వస్తున్న కొత్త నిజాలు అక్కడ అంతా మాయే ..! ఈ చెక్ పోస్ట్ కి చెక్ పెట్టేది ఎలా ? అసలు చెక్ పోస్ట్ లో కాసుల వర్షం ఎందుకు కురిపించాలి? మరీ ఇంత లా వసూళ్ల ..? ఇంత జరుగుతుంటే అక్కడ సీసీ కెమెరాలు ఏమైనట్లు..? మాయే రా అంత మాయే రా పాల్వంచ చెక్ పోస్ట్ అంతా మాయే రా..! కాసుల వర్షం కురిస్తే ఒక లెక్క లేనట్లయితే మరొక లెక్క అంటున్న చెక్ పోస్ట్ అధికారులు సిబ్బంది జిల్లా అధికారులకు మరియు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కి పిర్యాదు చేసినప్పటికి పట్టనట్టే వ్యవహరిస్తున్న వైనం పట్టనట్టే పట్టనట్టే వ్యవహరించడంలో పలు రకాల అనుమానాలకు దారి తీస్తుంది అంతేకాదు మాకు ఉన్న విశ్వసనీయ సమాచారం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క ఆర్టిఏ చెక్ పోస్ట్ నుంచి రాష్ట్రస్థాయి రవాణా శాఖ అధికారులకు నెల నెల ఒక్కొక్క చెక్ పోస్ట్ నుంచే లక్షల్లో ముడుపులు అందుతున్నట్లు గుసగుసలు చెక్ పోస్ట్ లో అంతలా అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం మామూళ్ల మత్తు అనే అంధకారంలో కూరుకుపోయి చోద్యం చూస్తున్న వైనం ఈ చెక్ పోస్ట్ కి చెక్ పెట్టేది ఎలా...? చెక్ పోస్ట్ లో



న్యూస్ తెలంగాణ

www.newstelangana.in

పాల్వంచ చెక్‌పోస్ట్‌లో..

అక్రమ వసూళ్లు..?

ఇంతలా వసుళ్ల పర్వం నడుస్తున్నప్పటికీ జిల్లా అధికారులకి కనిపించడం లేదా సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏమైనట్లు...? ప్రస్తుతం చూసుకున్నట్లయితే తెలంగాణలో అన్ని గవర్నమెంట్ కార్యాలయాలలో సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉన్నాయి కానీ చెక్ పోస్టు చూసుకున్నట్లయితే సీసీ కెమెరా పర్యవేక్షణకు కరువైనట్లుగా పలువురు వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు ట్రాన్స్పోర్ట్ కమిషనర్ జిల్లా కలెక్టర్ స్పందించి చెక్ పోస్ట్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డ్రైవర్లు కోరుకుంటున్నారు

# రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్



రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అన్నారు. కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజా పాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్తవర్ణ రంగుల శోభను నింపుతాయని అభిప్రాయపడ్డారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే ఈ పండుగ దేశమంతటా కొత్త మార్పునకు శ్రీకారం చుడుతుందని అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా త్వరలోనే దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే కొత్త ప్రజాస్వామ్య వాతావరణం వెల్లివిరిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం

కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని తాను కొరుకున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. ఆదివారం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని మంత్రి పొన్నం కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహామండపంలో పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు.

స్వామి వారి క్షేత్రంలోని గెస్ట్‌హౌజ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు స్వామి వారిని దర్శించుకున్నానని, ఇప్పుడు కుటుంబ సభ్యులతో వచ్చిన స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో తెలంగాణ సస్యశ్యామలం కావాలని మల్లన్నను వేడుకున్నట్లు తెలిపారు.



# రాహుల్ ఎప్పటికీ ప్రధాని కాలేరు..

## రేవంత్ మోసం చేస్తున్నారన్న కిషన్ రెడ్డి..!



కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఈ జన్మలో ప్రధాని కాలేరని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కానీ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే తెలంగాణలో గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను రేవంత్ రెడ్డి మోసగిస్తున్నారని అన్నారు.

ఆదివారం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జాతీయ నేతలు సునీల్ బన్సాల్, తరుణ్ చుగ్, ఎంపీలు లక్ష్మణ్, బండి సంజయ్, సీనియర్ నేతలు డీకే అరుణ, ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వారు చర్చించారు. తెలంగాణలో తమ పార్టీకి సానుకూల వాతావరణం నెలకొందని కిషన్ రెడ్డి చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల దగ్గరకు వెళ్లాలని అన్నారు.

# హస్తం పార్టీ రైతులకు మొండి చేయి

## సాగు నీరు అందక ఎండిన పంటలను పరిశీలించి, రైతులను ఓదార్చిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా గ్రామ పరిధిలోని ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చాచి రైతుంగానికి సాగు నీళ్ల అందించాలని, రాజకీయాలు కాకుండా రైతు ప్రయోజనాలపై దృష్టి సారించాలని కోరారు కాలువలు రాకపోవటం వలన, నీళ్ల లేక కొత్త బోర్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వేసిన బోర్లు కూడా పడలేదని అప్పుల పాలయ్యామని రైతుబంధు కూడా పడడం లేదని రైతులు మొరపెట్టుకుంటున్నారని దీంతో రైతుల పైన ఆర్థిక భారం పడుతుందన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిపాలనలో సాగునీరు పుష్కలంగా అందిందని పంటలు సమృద్ధిగా పండించామని, ఆరుగాలం శ్రమించి వరి పంట సాగుచేస్తున్న అన్నదాతల సమస్యలను



తక్షణమే పరిష్కరించాలని కోరారు బోనస్ కింద ఎకరానికి రూ. 500 చెల్లించాలని, ఎకరానికి రూ. 25 వేలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు ఆందోళనలో ఉన్న రైతుల సమస్యను పరిష్కారించకుంటే పోరాటానికి సిద్ధమవుతామన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి, మండల బీఆర్ఎస్ మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలి..

## ఆ యూట్యూబ్ ఛానళ్లపై కేటీఆర్ సీరియస్



బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ ఛానళ్లు కొన్ని, ఎలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా థంబ్‌నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ధ అబద్ధాలను చూపిస్తున్నాయని మండిపడ్డారు. గుడ్డి వ్యతిరేకత వలనో లేదా అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడి ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను, ఫేక్ న్యూస్‌లను ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఇది వ్యక్తిగతంగా తనతోపాటు, బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జరుగుతున్నదని భావిస్తున్నామని పేర్కొన్నారు. కేవలం ప్రజలను అయోమయానికి గురి చేసి, తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చర్యగా భావిస్తున్నామని తెలిపారు. గతంలో తమపై అసత్య ప్రచారాలను, అవాస్తవాలను ప్రసారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థలపైన కూడా న్యాయపరమైన చర్యలు ప్రారంభించామని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ ఛానల్స్ చేస్తున్న ఈ దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కొంటామని తెలిపారు. అసత్యాలను అదే పనిగా ప్రచారం చేసి, అడ్డమైన థంబ్‌నెయిల్స్‌తో వార్తల పేరిట ప్రాపగండాకు పాల్పడుతున్న యూట్యూబ్ ఛానళ్లపైన పరువు నష్టం కేసులు నమోదు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. దీంతోపాటు ఆయా యూట్యూబ్ ఛానళ్లను నిషేధించాలని యూట్యూబ్‌కి అధికారికంగా ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తూనే, కుట్రపూరితంగా వ్యవహారం నడిపే యూట్యూబ్ ఛానళ్లు చట్ట ప్రకారం తగిన శిక్షకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

# మార్చి 31న ఢిల్లీలో ప్రతిపక్షాల 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీ

లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా ఈ నెల 31న ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో మెగా మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ ప్రకటించింది.

'సేవ్ డెమోక్రసీ' నినాదంతో భారీ ర్యాలీ చేపడతామని ప్రతిపక్షాల నేతలు తెలిపారు. (%ాఖజవ ణవఎశీ్ఛతీఖషఎ మీఖతీఎష్ట్ర%) ఆదివారం ఆప్ నేతలతో కలిసి కాంగ్రెస్, సీపీఎం నేతలు సంయుక్త నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్ట్ తీరుపై ప్రజల్లో చాలా ఆగ్రహం ఉందని ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ అన్నారు. రాజకీయ నాయకులను భయపెట్టేందుకు, ప్రతిపక్షాలను నిర్మూలించేందుకు దర్యాప్తు సంస్థలను ప్రధాని మోదీ ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. కాగా, ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అరవిందర్ సింగ్ లవ్లీ కూడా బీజేపీపై మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా? అని ప్రశ్నించారు. ఎన్నికైన ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తున్నారని, పురాతన రాజకీయ పార్టీ ఖాతాలను స్వాధీనం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ' ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు మా నేత రాహుల్ గాంధీ యుద్ధం చేస్తున్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గదు' అని అన్నారు.

ప్రజా గొంతుక

సోమవారం 25 మార్చి 2024

# ఘనంగా మట్టలాఆదివారం...

క్రైస్తవులు ఆచరించు పండుగలు ఒకటిగా మట్టలాదివారం దొనకొండ మండలంలోని అన్ని సంఘాల చర్చిలు వారు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రకాశం జిల్లా దొనకొండ లో క్రైస్తవులు ఆయా మందిరాలలో భక్తిశ్రద్ధలతో (ఫామ్ సండే) మట్టల ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. గుడ్ ఫ్రైడే కి మూడు రోజులు ముందుగా పరిశుద్ధ వారముగా (హెూలీ వీక్) భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారు.క్రీస్తుశకం క్రీస్తు చనిపోకముందు మొదటి శతాబ్దంలో ఇశ్రాయిల్ యూదులు ఆనాడు ఏసుక్రీస్తుల వారిని ఖర్జూరపు మట్టలత సంతోషంగా ఊరేగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఏబీఎం చర్చ్ ప్రభుదాస్ పాస్టర్ మరియు, సి ఎస్ ఐ చర్చి పాస్టర్ కిషోర్ బాబు, లోతరం చర్చి పాస్టర్ జాకబ్ ఆర్ సి ఎం చర్చి ఫాదర్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల వారిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు

అదే క్రమంలో ఆనవాయితీగా క్రైస్తవులు ఈ దినాలలో మట్టలాదివారాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొని ఆలయ ప్రదక్షిణాలు జరుపుకుంటూ ఈతమట్టలు ఖర్జూరపు మట్టలతో భక్తిశ్రద్ధలతో దేవుని ప్రార్థించుకోవటం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి క్రైస్తవుడు ఎన్ని ఆటంకాలు ఉన్నా ఈరోజు ఆలయానికి వచ్చి పూజ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అల్పాహారంగా ప్రేమ విందును సిఎస్ఐ చర్చి ట్రెజరర్ తాటిగిరి జాన్ బాబు ఏర్పాటు చేయడం జరిగింది.



# ఎస్సై క్రాంతి కుమార్ ను ఘనంగా సన్మానించారు

దొనకొండ రైల్వే స్టేషన్ లో ఆర్పీఎఫ్ ఏఎస్ఐ క్రాంతి కుమార్ గత రెండు సంవత్సరాల దొనకొండ రైల్వే పరిధిలో ఆయన ఏఎస్ఐ గా పని చేస్తున్నారు అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సైగా ప్రమోట్ చేస్తూ పదవి బాధ్యతలు సికింద్రాబాద్ డివిజన్ రామగుండం కు వెళ్ళటం జరిగింది ఈ సందర్భంగా రైల్వే శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు వివరాల్లోనికి వెళ్ళగా ప్రకాశం జిల్లా దొనకొండ లో ఎస్సై క్రాంతి కుమార్ ఆయన వచ్చిన నాటి నుండి రైల్వే ఆస్తులు కాపాడడంలో రైళ్లలో దొంగతనాలను అరికట్టడంలో మంచి ప్రదర్శనను చూపించేవాడు అనేక పర్యాయములు పెద్ద మొత్తంలో రైల్వే ప్రాపర్టీని కాపాడి రైల్వే వారికి ఉన్నతాధికారుల దృష్టికి గుర్తింపు పొందడం అందులో భాగంగా ఎస్సైగా ప్రమోషన్ ఇచ్చి సికింద్రాబాద్ డివిజన్ లో రామగుండం నందు పనిచేయుటకు ఉత్తర్వులు అందాయి అందులో భాగంగా స్థానికంగా రైల్వే శాఖ సిబ్బంది ఆర్పిఎఫ్ సిబ్బంది పలువురు స్నేహితులు సన్మానిస్తూ శాలువాకప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎందరో ఆదరభిమానాలు పొందిన వృత్తి రీత్యా తను ఎందరికో సహాయకరంగా ఉంటూ మంచికి మారుపేరుగా మనలను పొందిన క్రాంతి కుమార్ విడిచి వెళ్ళటం చాలా బాధాకరమంటూ ఏదేమైనాప్పటికీ ఎస్సైగా ప్రమోషన్ గా వెళుతున్న క్రాంతి కుమార్ను ఆశీర్వదించడమైనదని శాలువాలు కప్పి సన్మానించారు

అనంతరం వచ్చిన అందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో రైల్వే ఆర్పిఎఫ్ శాఖ ఏఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు మార్కాపురం, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, భాస్కర్ అబ్బులు దొనకొండ ఆర్పిఎఫ్ శాఖ బి శ్రీనివాసరావు కోటిరెడ్డి మురళి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు : కలెక్టర్

హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ శశాంక జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్క చోట చేర్చే ఈ హెూలీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హెూలీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది



# విదేశాలకు పంపిస్తానని రూ.2.71కోట్లు టోకరా.. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

హైదరాబాద్ నగరానికి చెందిన యువతిని విదేశాలకు పంపిస్తానని చెప్పి రూ.2.71కోట్లు అకౌంట్ల నుంచి లూటీ చేసిన సైబర్ నేరగాడిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. నగర పరిధిలోని మధినగూడకు చెందిన యువతికి మ్యాట్రిమోనిలో శ్రీ బాల వంశీకృష్ణ వ్యక్తి పరిచయమయ్యాడు. తాను గ్లెన్మార్క్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్గా పని చేస్తున్నానని నమ్మబలికాడు. యువతిని అమెరికా తీసుకెళ్తానని నమ్మబలికాడు. అయితే, యూఎస్ పార్ట్నర్ వీసా కోసం సిబిల్ స్కోర్ 850 ఉండాలని చెప్పాడు.

# గురుతర బాధ్యత గుర్తుచేసిన కవిత్వం

సమాజంలో ఏ మార్పులు జరిగినా అవి పిల్లలపై ప్రభావం చూపుతాయి. పేదరికం, సామాజిక వివక్షల వల్ల మొదట నష్టపోయేది పిల్లలే. పెద్దలు గ్రహించినంతగా పిల్లలు లోతు గ్రహించలేరు. అయినా, తమకున్న అవగాహన మేరలో పిల్లలే రాసిన రచనలున్నాయి. పిల్లల కోసం పెద్దలు రాసిన రచనలున్నాయి. అణచివేతకు గురవుతున్న బాల్య జీవితం పట్ల బాధ్యతతో పిల్లలు-బడి కేంద్ర బిందువుగా పెద్దలు రాసిన రచనలున్నాయి.

అట్లా కందుకూరి శ్రీరాములు రాసిన 'పలకల నుంచి పలుకుల వైపు' కవితా సంపుటి వినూత్నమైంది. పిల్లల పట్ల బాధ్యతాయుతమైన అనురక్తికి నిలువెత్తు ప్రతిరూపం. పిల్లల హృదయం ఎంత నిర్మలంగా ఉంటుందో, అంతటి స్వచ్ఛదనంతో పిల్లల్లో పిల్లవాడై, పెద్దదిక్కయి, అనుభవజ్ఞుడై, చైతన్యం కలవాడై చలించిపోయి ఈ కవితలు రాశారు. విద్యకై వచ్చి విశ్వసేవకై అక్షర విల్లంబులు సిద్ధం చేసుకునే గురుతర బాధ్యతను కవి అక్షరబద్ధం చేశారు.

కవిత్వం రాస్తున్నప్పుడు ఏం చెప్తున్నామనే స్పృహ ఎంత ముఖ్యమైందో, ఎలా చెప్తున్నామనే ఆలోచన కూడా అంతే ముఖ్యమైంది. కవికి ఒక లక్ష్యం, ఒక విధానం ఉంటే ప్రయోజనం నెరవేరుతుంది. శ్రీరాములు కవిత్వానికి ఆ చేవ ఉన్నది. ఈ సంకలనంలో కవి బాల్యపు అనుభవాలు చిగురుకలలై నెమరువేసిన జాడలు లేకపోలేదు. తన బాల్యం వలె బడిపిల్లల బాల్యం ఎలా పోతున్నది, ఎలా భిన్నంగా ఉన్నది వంటి పరిశీలనలు బేరీజు వేసుకొని చూశారు. చిగురు కలలు ఏమిటివి? చెదిరిన చిగురు కలలు ఏమిటివి? తెలుసు కనుక 'కన్ను మీద కనురెప్ప పడ్డంత సున్నితం/ మట్టి పెళ్ళ మీద తొలకరిపడ్డంత/ నునిశితం-నువానసత్వం' గురించి రాయగలిగారు.

'బడి గంట కొట్టే వేళ విద్యార్థులను అలర్ట్ చేయటం అటెండర్కు తెలిసిన విద్య' అన్నారు కవి కందుకూరి శ్రీరాములు. గంట ఒక సూచన, హెచ్చరిక, బాధ్యతను గుర్తు చేయటం, కాలం విలువ తెలియచెప్పటం ఆ పనిని నిర్వర్తిస్తున్నది. అటెండర్ను ఆయన కావ్య వస్తువు చేశారు. ఈ కవితా సంకలనంలో కవిగా తాను మొదలైన తొలినాళ్ల 'పయనం' ఉన్నది. నందిని సిధారెడ్డి, కందుకూరి శ్రీరాములు, కర్నాల బాలరాజు కవులు ముగ్గురు కలిసి ప్రచురించిన 'దివిటీ' తొలి మినీ కవితా సంకలనంలోనూ ఈ కవిత ఉన్నది. ఇంటి చుట్టూ, పంట చుట్టూ, బడి చుట్టూ, గుడి చుట్టూ, ఊరి చుట్టూ, చెరువు చుట్టూ బాట నిండా ముండ్లే ఉన్నప్పుడు గమ్యం దూరమనో, మరో కారణమనో పయనాన్ని ఆపుకొని బతుకు ఆగం చేసుకోవటం కంటే 'ముళ్ల ప్రయాసనే నయం 'కాలికి గాయమైనా/ గమ్యాన్ని చేరగలం' అనే పరమార్థాన్ని ధీమానిచ్చారు. అలాంటిదే కే.శ్రీనివాస్తో కలిసి రాసిన కవిత లాంగ్ మార్చ్ 'చీకటి కోటపై దండయాత్రకు చేస్తున్న కవాతు టార్చ్ లైట్ వేసి దారిని చూపిస్తుంది'.

ఉపాధ్యాయుని వృత్తి విద్య బోధించటమే. జ్ఞాన ప్రసరణ చేయటమే. అంతకంటే ఇవ్వటానికి ఏముంటుంది. అలాంటి ఉపాధ్యాయుడి పట్ల గౌరవంగా ప్రవర్తించటం సంస్కారం. అందుకు భిన్నంగా కొందరు పర్యవేక్షకులు స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కూడా విస్మరించి అత్యుత్సాహాన్ని చూపటమో, లేక మరే కారణం వల్లనో మనసు నొప్పించిన సందర్భాలు లేకపోలేదు. అలాంటి సందర్భం ఎదురైనప్పుడు కవి స్పందన ఎలా ఉంటుందో 'అక్షరబ్రహ్మలం' ఒక రుజువు. బోధనా వృత్తిలో వాళ్లందరి పక్షాన నిలబడి రాసినట్టుగా ఉంటుంది కవిత.

ఒక్కపూటైనా పస్తులుండటం తెలువని వారు ఆకలి గురించి చెప్పటం విడ్డూరంగానే ఉంటుంది. జీవితాన్ని అర్థం చేసుకోవాలంటే కవి తనివి తీరా బతికి చూడమన్నాడు. అప్పుడే సంస్కారం అందుతుందని తన కవితకు సార్థకత చేకూరుతుందని కవి కందుకూరి శ్రీరాములు ప్రబోధం చేశారు. 'శిలను చెక్కితే', 'శబ్ద శరీరం', 'ఆకాశం అంచు', 'డోలాయమానం', 'రిక్త నేత్రాలు', 'రథాన్ని మళ్లించు లక్ష్మణా!' మొదలైన కవితలు ఒక క్షణం ఆపి ఆలోచింపజేస్తాయి.

రైతు భూమిని, నాగలిని మొక్కి వ్యవసాయం పనిలోకి దిగుతాడు. వృత్తుల వాళ్లు అలాగే పనిముట్లను మొక్కి పని చేపడతారు. అవి అన్నం పెడుతున్నాయి కనుక అంతటి కృతజ్ఞతాభావం. అదే నమ్మకంతో కాగితాన్ని కాలితో తాకొద్దని మొక్కాలని పెద్దలు చెప్తారు. కానీ, చేతులే లేని విద్యార్థి కాలుతో రాస్తున్నాడు. అతడు, తన లోపలి బాధను దాచుకుంటూ అందరితో హాస్యంగా మెదులుతున్నాడు. ఆ సందర్భం ఒకటి కందుకూరి శ్రీరాములును తొలిచివేసింది. ఆ సంతోషం వెనుక ఉన్న దుఃఖాన్ని చూసి ఆర్ద్రమై కవిత రాశారు. వస్తువుకు కొదవలేదు. వస్తువు చుట్టూ శిల్పం కఠిన వాస్తవాలను దర్శింపజేస్తుంది. ఇట్లా 'పలకల నుంచి పలుకుల వైపు' సంపుటిలో జీవితంలోని వర్తమాన అంశాలున్నాయి. కనుక పలకకు ఒకవైపు వర్ణమాల దిద్దుకోవటం అయితే మరోవైపు జీవితం ఉన్నది.

ఒక్కపూటైనా పస్తులుండటం తెలువని వారు ఆకలి గురించి చెప్పటం విడ్డూరంగానే ఉంటుంది. జీవితాన్ని అర్థం చేసుకోవాలంటే కవి తనివి తీరా బతికి చూడమన్నాడు. అప్పుడే సంస్కారం అందుతుందని తన కవితకు సార్థకత చేకూరుతుందని కవి కందుకూరి శ్రీరాములు ప్రబోధం చేశారు.

అట్లానే ఉపాధ్యాయ సేవాకాలంలో మనసుకు తాకిన గాయాలు కవికి ఉన్నాయి. అందుకే.. 'చదవటమూ నేర్పటమూ నేరమైన కాలంలో/ ఆచార్యుడు అనాగరికపు ఉన్మాదికి బలి అవుతాడు.' అని వాపోయాడు. చాలా సూటిగా స్పష్టంగా సరళమైన పదాలతో మన హృదయాన్ని తాకుతాడు. ఎవరు ఎంత ఎగిసిపడ్డా, ఎవరు గుర్తించకపోయినప్పటికీ, ఉపాధ్యాయుడిని పిల్లలు గుర్తుంచుకుంటారు సమాజం గుర్తుంచుకుంటుంది. ఇప్పటికీ కందుకూరి శ్రీరాములును పిల్లలు ప్రేమగా పలకరించటం నాకు తెలుసు. బహుశా ఆ అనుభవంతోనే 'చచ్చినా బతికినా/ ధర పలికేది విలువ దక్కేది/ ఒక ఏనుగుకి, ఉపాధ్యాయునికి' అంటూ అత్యున్నత స్థానాన్ని కవి కల్పించారు.

మరొకచోట 'ఉదయం ఆగదు ఉద్యమం ఆగదు' అన్నారు. కవిత్వం 'పిడక కాదు పిడకలో మెరిసే నిప్పు' అన్నాడు. 'అహంభావం బుల్డోజర్/ ఎందరి జీవితాలను బలి గొంటుందో/ అధికారం లాంటి/ ఎందరి ఆలోచనలను పగుల గొడుతుందో' అని కలత చెందిన కవి అక్షరాల సైన్యాన్ని తయారు చేసుకున్నారు. ఆ అక్షరాలే ఆయుధాలై కాగితం నిండా తల ఎత్తుకొని పహరా కాస్తాయని కవి నమ్మకం.

## కలెక్టర్ విచారణ చేపట్టాలి బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చి 24



మంథని ముత్తారం మండలంలో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వర్థిస్తున్న ఎం పి ఓ పంచాయతీరాజ్ చట్టానికి తూట్లు పొడుస్తూ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడుఅని బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ ఆరోపణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తారం ఎం పి ఓ పైన పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, లోకాయుక్త ఏసీబీ డిజికి పిర్యాదు చేయనున్నట్లు సంతోష్ గౌడ్ తెల్పిన్నారు.

## చిన్నారి లక్షికను ఆశీర్వదించిన యువనాయకుడు ఎంపీటీసీ సిలివేరు విష్ణు




ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన జంపాల ప్రభాకర్ రమ్యశ్రీ ల కూతురు లక్షిక పుట్టిన రోజు వేడుకలను మర్రిగూడ మండల కేంద్రంలో విజయ్ గార్డెన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యువనాయకుడు దామెర భీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి అయితరాజు రాములు, కడారి పెద్దయ్య, అంబల్ల రవి గౌడ్, సిరికొండ వెంకటయ్య, కడారీ యాదయ్య, సిరగోని శ్రీను, కర్నాటి మహేష్ గౌడ్, సిరికొండ రమేష్, సిరగొని వెంకట్, కొట్టం రవి, కర్నాటి శివ గౌడ్, సాయికుమార్ గౌడ్, సిరికొండ మహేష్, కొండూరు శేఖర్ గుప్త మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కమిటీ సభ్యులుగా బచ్చ శ్రీనివాస్ గుప్తా




యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 24 వ వలిగొండ ప్రజా గొంతుక.ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మండల కేంద్రానికి చెందిన భ బచ్చ.శ్రీనివాస్ గుప్తను నియామక చేయడం జరిగిందని నియామక పత్రం జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను ఎంపిక చేసినందుకు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర జిల్లా మండలసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలూపేప్రధానంగా ముందుకు నడుస్తామని ఆయన అన్నారు

## ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చ్ 24



తెలంగాణ రాష్ట్ర ఐటి%డ% పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండల%శీ% నాగేపల్లి గ్రామానికి చెందిన మొల్లు శ్రేయాస్ (%బా/హా% మహేష్) కు 2,50,000 %బూజ% ఇప్పించారు.మంథని నియోజకవర్గం లోని రామగిరి మండలము నాగేపల్లి గ్రామానికి చెందిన మొల్లు శ్రేయాస్ కు న్యూరో సర్జన్ సమస్యకి సంబంధించిన( 2,50,000 ఎల్ ఓ సి) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సి ఎం ర్ ఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 2 లక్షల 50వేల ఎల్ ఓ సీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఈ రోజు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.2,50,000 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

## జమ్మికుంట మోత్కూలగూడెం వాసికి రాష్ట్ర స్థాయి అవార్డు

ప్రజాగొంతుక న్యూస్ జమ్మికుంట టౌన్:-




మోత్కూలగూడెం కు చెందిన పొనగంటి సంపత్ పటేల్ రెండవ సారి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు.పెద్దపల్లి జిల్లా డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో టి . బి ల్యాబ్ సూపర్ వైజరగా విధులు నిర్వహిస్తున్న కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ%శీ% జమ్మికుంట మున్సిపల్ పరిధి మోత్కులగూడెం కు చెందిన పొనగంటి సంపత్ పటేల్ వారు అందించిన సేవలకు గాను ప్రపంచం క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మార్చి 24న హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి ఆవరణములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ ఫెయిర్ అధికారి రవీందర్ నాయక్, మరియు తెలంగాణ రాష్ట్ర ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ సుమలత ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర టి. బి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం చేతుల మీదుగా టి. బి ల్యాబ్ సూపర్ వైజరగా పొనగంటి సంపత్ రెండవసారి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. సంపత్ పటేల్ చేస్తున్న సేవకు ఇది నిదర్శనమని, ప్రతి కేసును ఇంటిపేరుతో సహా గుర్తుంచుకొని ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తారని పెద్దపల్లి జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ , డా.సుధాకర్ రెడ్డి(ఎన్టీఈపీ) కొనియాడారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యములో వారిని ఘనంగా సన్మానించారు.తమ గ్రామ నివాసి ఇలా రెండవ సారి రాష్ట్రస్తాయి అవార్డు పొందడం చాలా సంతోషదాయకమని, సంపత్ సేవలు ప్రశంస నియమని మోత్కూలగూడెం చెందిన డాక్టర్ ఊడ్గుల సురేష్, డాక్టర్ కామిశెట్టి కిషోర్, మరియు పలువురు గ్రామ పెద్దలు,తోటి మిత్రులు,కుటుంబ సభ్యులు సంపత్ పటేల్ కు అభినందనలు తెలిపారు.సంపత్ పటేల్ రెండవసారి రాష్ట్రస్తాయి అవార్డు అందుకోవడం మాలాంటి ఉద్యోగులకు స్ఫూర్తి దాయకమని 'సన్మిత్ర ' ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సంపత్ పటేల్ కు అభినందనలు తెలిపినారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు





ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

ప్రజా సమస్యలు పరిష్కారంపై కృషి చేస్తా
సత్కరిస్తున్న జర్నలిస్టులు

ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషించే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు.

ఆదివారం భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు జిల్లా నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలలకు సంబంధించి అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.భద్రాచలం జర్నలిస్టులతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు.అందరి సహకారంతో ఎమ్మెల్యే హోదా దక్కించుకున్న భద్రాచలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,ఇందుకు సహాయ,సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు అందరూ సహకరించాలని కోరారు.అనంతరం

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును జర్నలిస్టులంతా ఘనంగా సత్కరించారు.

# వంద రోజుల పాలనలో వైఫల్యం చెందిన కాంగ్రెస్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి

తొర్రూర్ మార్చ్ 24(ప్రజా గొంతుక )



వంద రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగా రాం మోహన్ రెడ్డి తెలిపారు.

తొర్రూరు లో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆద్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ సాధ్యం కాని హామీలను ఇచ్చి రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది అని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఝాన్సీ,యశస్విని ల నాయకత్వం పై విశ్వాసం రోజు రోజుకు తగ్గిపోతుంది అని,దొర పాలన పోయి దొరసాని పాలన వచ్చింది అని,పాలకుర్తి ప్రజలు పెనం మీదినుంచి పొయ్యి లో పడ్డట్లయిందని ఎద్దేవా చేశారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎర్రబెల్లి దయాకర్ రావు జైలుకెళ్ళడం ఖాయమని,తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

వరంగల్ పార్లమెంటు సీటును రెండు లక్షల మెజారిటీ తో బీజేపీ గెలువబోతుంది అని ధీమా వ్యక్తం చేశారు.ఈనెల 27న తొర్రూరు లో బీజేపీ లో వివిధ పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్లు,ఎంపీటీసీ లు, కౌన్సిలర్ లు,ఆయా పార్టీల జిల్లా,మండల నాయకులు పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలిపారు.రాబోవు తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కన్నయ్య, జిల్లా నాయకులు రంగు రాములు,సాయిని ఝాన్సీ,తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్ , రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్,అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బేడ బుడుగజంగం జాతీయ నాయకులు కిన్నెర యాదగిరి, ఎస్సీ మోర్చా అద్యక్షుడు మంగళపల్లి యాకయ్య, జిల్లా,మండల నాయకులు నవీన్ రెడ్డి,గడల శేఖర్,గట్ల భరత్,నూనె అనిల్,యువ మోర్చా అర్బన్ అద్యక్షుడు కాగు నవీన్,శక్తి కేంద్రం ఇంచార్జీలు విజయ్ కుమార్,

వినయ్ శర్మ,ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాజ్ కుమార్,యువ మోర్చా అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,బూత్ కమిటీ అధ్యక్షులు గంధం రాజు,శ్రీనాథ్,సంతోష్, శ్రీనివాస్ చారి,శ్రీనివాస్,రాజేందర్,

విశాల్,తేజస్,రాజ్ కుమార్, నాగేష్, జగదీష్,దేవరుప్పుల మండల అధ్యక్షులు కాసాని సత్తెన్న,నర్సింహ చారి,సోషల్ మీడియా కన్వీనర్ లు శివ,భాస్కరా చారి,రూరల్ మండలం ఉపాధ్యక్షులు విష్ణు, కార్యదర్శి గట్టు రాంబాబు,సిహెచ్ రాజు,కార్తీక్ సతీష్,సంతోష్,గణేష్, సుమన్,తూర్పాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగకు కనిపించని జాజిరి





ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి :

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఉమ్మడి జిల్లాలో చాలా ప్రాంతాల్లో

కాముని పున్నమి (పౌర్ణమి) ముందు వారం నుండి గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు జాజిరి ఆడుతూ ఉంటారు. ఇందులో పురుషులు మహిళలు చిన్నారులు వేరువేరుగా జాజిరి ఆడుతూ ప్రతి ఇంటి దగ్గర ధాన్యం డబ్బులు వసూలు చేస్తూ ఉంటారు. పౌర్ణమికి రెండు రోజుల ముందు పెద్ద వారు మహిళలు, పురుషులు వేరువేరుగా డప్పు వాయిద్యాలతో రంగులతో ప్రతి ఇంటిదగ్గర పెద్ద హంగామా సృష్టిస్తూ ఉంటారు. ఈ సంవత్సరం ఆ హడావుడి పెద్దగా కనిపించటం లేదు గ్రామాల్లో పట్టణాలలో కమ్యూనిటీల వారు బాగా పండుగను జరుపుకుంటారు. ఈ సంవత్సరం చాలా తక్కువగా కనిపిస్తున్నారు. రాబోయే రోజుల్లో జాజిరి కనుమరుగై పోతుందేమో అనే సందేహం కలుగుతున్నది. ఈ జాజిరి ఆడేవారు లేని వారు కాదు

కానీ వారి పూర్వీకుల నుండి కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సరదాగా ఆడుతూ ఎంజాయ్ చేస్తూ ఉంటారు. అందరూ మిత్ర బృందం తో హోలీ రోజు రంగులతో ఆటలాడి అనంతరం స్నానాలు చేశాక, పిల్లలు పెద్దలు వనభోజనాలు దావత్ లు చేస్తుంటారు ప్రస్తుత రోజుల్లో ఇది ఒక రకమైన ఎంజాయ్ ఏది ఏమైనా జాజిరి కనుమారుగై పొయే ప్రమాదం పొంచి ఉందనడానికి గ్రామీణ ప్రాంతాల్లో తగ్గిన జాజిరి ఆటలే ఇందుకు నిదర్శం

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షణ

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మర్రిగూడ, నాంపల్లి మండలాలకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం మర్రిగూడ మండలం సరంపేట క్రాస్ రోడ్డు దగ్గర పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్క్వాడ్ సభ్యుడు యశ్వంత్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వే లైన్స్ వీడియో రికార్డు తప్పనిసరిగా వీడియో రికార్డు చేస్తామని,ఎన్నికల నియమాలి ప్రకారం ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉందని, 50 వేలకు పైబడి ఉన్న నగదు కు సంబంధించిన పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు.

### కొత్వాల్ గూడ లో మల్లన్న కళ్యాణంలో

# పాల్గొన లిమ్స్ హాస్పిటల్ ఎండీ రాంరాజ్





డాక్టర్ రాంరాజ్కు శాలువతో సత్కరించిన గ్రామ పెద్దలు

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కొత్వాల్ గూడ లో మల్లన్న కళ్యాణం, లో పాల్గొన్నా లిమ్స్ డాక్టర్ ఎండీ రాం రాజ్, డాక్టర్ సంతోష్,పాల్గొన్నారు, ప్రతి సంవత్సరం జరిగే కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసినారు. లిమ్స్ హాస్పటల్ డాక్టర్ ఎండి రామ్ రాజ్ పూజలో పాల్గొన్నారు

పరమశివుని ఆశీస్సులు,తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామశివుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషన్లో మెలగాలని ఆ దేవున్ని కోరుకున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పరమశివుని ఆశీస్సులు తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## జిన్నింగ్ కాటన్ మిల్ లో భారీ అగ్ని ప్రమాదం



ప్రజా గొంతుక /జిల్లా నారాయణపేట/ మగనూర్ మండలం

వద్వట్ స్టేజ్ 167 హైవే పక్కన ఏరుపటు చేసిన బసవేశ్వర జిన్నింగ్ కాటన్ మిల్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు షార్ట్ సర్క్యూట్ తో మిల్లు కాలి బూడిదైంది అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పత్తి బిడ్డల్స్ జిన్నింగ్ చేయడానికి తీసుకొచ్చిన విత్తనాలు అగ్నికి హోహుతి అయ్యాయి ఈ విషయాన్ని గమనించిన పక్కన ఉన్న రైస్ మిల్లులు కూలీలు గమనించి ఈ విషయం యజమానికి తెలిపారు యజమాని పోలీస్ ఫైర్ సిబ్బందికి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు నారాయణపేట మక్తల్ నుండి పెద్ద ఎత్తున ఫైర్ ఇంజన్లు ఇతర వాటర్ ట్యాంకర్లు వచ్చాయి పక్కనే ఉన్న రైస్ మిల్లులకు మంటలు వ్యాపించకుండాఅదుపు చేశారు మిల్లితో పాటు జీన్నింగ్ కోసం తెచ్చిన పత్తి విత్తనాలు కాలి బూడిదయ్యాయి దాదాపుగా రూ 8. కోట్ల వరకు నష్టం అయినట్టు మిల్లు యజమానం తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని వివరాలు సేకరిస్తున్నారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్

ప్రజా గొంతుక : బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు అని

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ హోలీ పండుగను జరుపుకోవాలని ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.హోలీ పండుగ వచ్చిందంటే ప్రజలంతా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా ఈ హోలీ ని జరుపుకుంటారని వారు అన్నారు.హోలీ హోలీల రంగ హోలీ చమ్మకేళిల హోలీ అమ్మలక్కలు ఇంటింటికి తిరుగుతూ తోచినంత సహాయం చేయమని అడుగుతారు దానితో వారంతా కలిసి చిన్నపాటి దావత్ ని ఏర్పరచుకుంటారు. ప్రజలందరూ కెమికల్ తో తయారైన రంగులను సాధ్యమైనంత వరకు తక్కువగా వాడి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్త తీసుకోవాలని వారన్నారు.



## క్యామ మల్లేశం ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

కురుమ లను గుర్తించినమాజీ సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



కురుమ లను గుర్తించి భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా స్థానాన్ని కల్పించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు అని కురుమ సంఘం నాయకుడు ఏంటే శ్రీనివాస్ అన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కురుమ సంఘం నాయకుడు ఏంటే శ్రీనివాస్ మాట్లాడుతూ,బిఆర్ఎస్ పార్టీ క్యామ మల్లేశం,కు భువనగిరి పార్లమెంట్ టికెట్ కేటాయించడం హర్షించదగ్గ విషయమని బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం చంద్రశేఖర్ రావుకు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కురుమల మద్దతు ఉంటుందని, అలాగే భువనగిరి పార్లమెంట్ కేటాయించి నందుకు క్యామ మల్లేశం ను బారి మెజార్టీతో గెలిపించు కుంటామని, అతనికి బచ్చన్నపేట మండలం కురుమ సంఘం తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

## నామినేటెడ్ పోస్టుల్లోతగిన ప్రాధాన్యత కల్పించాలి

మేకల రమేష్(ఆర్ యం పి )

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు కి నామినేటెడ్ పోస్టు త్వరలో జరగబోయే జెడ్పిటిసి ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్ గా, తగిన ప్రాధాన్యత కల్పించాలని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేకల రమేష్ ( గ్రామీణ వైద్యులు) అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన మల్లు భట్టి విక్రమార్క గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి కృషిచేసి బట్టి గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన జిల్లా నాయకులు డా.కోటా రాంబాబు కి నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రియ శిష్యుడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ. ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడు మన రాంబాబు. డా "రాంబాబు పార్టీకి చేస్తున్నటువంటి సేవలను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రజా సుధాకర్ రావు సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దవంగర మార్చ్ 24(ప్రజా గొంతుక)

పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామ వాస్తవ్యులు

పూర్వ చెన్నూరు ఎమ్మెల్యే డా నేమురుగొమ్ముల సుధాకర్ రావు సంతాప సభలో ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సి రెడ్డి.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పుష్పంజిలి ఘటించి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడసానుభూతిని తెలిపిన...స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి.వారి వెంట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు,ఉన్నారు.

## మండల నూతన కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మరియు జనరల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఎన్నిక బోనకల్ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బోనకల్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ఇరుగు పుల్లారావు,( ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్) ప్రధాన కార్యదర్శిగా బొల్లె పోగు వీరబాబు కోశాధికారిగా మల్లెల కృష్ణ వైస్ ప్రెసిడెంట్ గా జానుపాటి రేణుక బొడ్డుపల్లి కొండలరావు జాయింట్ సెక్రటరీగా గద్దల కిరణ్ ఎస్ కే నాగుల మీరా ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోటా లోకేష్ మరియు జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు జనరల్ సెక్రెటరీ పొట్ట పింజర చిట్టిబాబు వైస్ ప్రెసిడెంట్ ముత్యాల రాజా మరియు జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప పండుగ కు లగ్న పత్రిక



ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనికేసిరెడ్డిపల్లి కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప పండుగ కోసం లగ్న పత్రిక నిర్వహించారు, అనంతరం కురుమ కులస్తులంతా కలిసి,జల్లి కడవల

తో పాలు నీళ్లు నెయ్యి పోశారు ఏప్రిల్ 27 తారీకు మొదలు

కొనిఏప్రిల్ 29 తారీకు నాడు బీరప్ప కామరతి కళ్యాణం నిర్వహిస్తామని, ఒగ్గు పూజారులు తెలిపారు, అని దీనికి అందరు కురుమ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించామని ఈ కార్యక్రమంలో జక్కుల పెద్దమనిషి కనకయ్య సిమ్మ నరసింహులు కొల్లే మల్లయ్య జక్కుల అయ్యాలం రాజయ్య ఎల్లయ్య లక్ష్మణ్ పరశురాములు గిరి బీరయ్య రాములు ప్రశాంత్, పండుగ ఏలాంటి ఇబ్బంది లేకుండా జరుపుకుంటామని అందరూ సహకరించాలి అన్నారు.



## చిత్తాపురం స్టేజి వద్ద. స్కూటీని ఢీ కొట్టి కారు పల్టీ



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చ్ 24 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మోత్కూరు ప్రధాన రహదారి మీద ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు హైదరాబాద్ కు చెందిన వారు కారులో మోత్కూరుకు పెళ్లికి వెళుతుండగా చిత్తాపురం స్టేజి వద్ద. స్కూటీని తప్పించబోయి కారుపల్టి కొట్టగా. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులు గాయాలు అయ్యాయని అక్కడే ఉన్న స్థానికులు తెలిపారు వారిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా భువనగిరిప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## మదర్ థెరిస్సా సేవాసదనమునందు అన్న వితరణ

ప్రజా గుంతక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర పట్టణ వాస్తవ్యులు పుల్లఖండం రామమూర్తి 40వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పుల్ల ఖండం చంద్రశేఖర్ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు. పుల్లఖండం రామమూర్తి మీ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.పుల్లఖండం చంద్రశేఖర్ మీ నాన్నవర్ధింతి సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము,మధిర. 8328226423.

# హైదరాబాద్ చరిత్రను వక్రీకరించిన గత ప్రభుత్వాలు

**ప్రతీ ఒక్క హిందువు చూడాల్సిన సినిమా "రజాకార్"**
**17 సెప్టెంబర్ తెలంగాణా విమోచన దినోత్సవ చరిత్ర ను వెలుగులోకి తెచ్చింది భారతీయ జనత పార్టీ**
**"నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం**
**తెలంగాణా విమోచనం కోసం అసువులు బాసిన వీరుల త్యాగం మరువలేనిది "అందే బాబయ్య" బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి డీకే అరుణ సహకారంతో షాద్ నగర్ ఎస్వీసి రామకృష్ణ థియేటర్ లో "రజాకార్" సినిమా బిజెపి నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్, నందిగామ వెంకటేష్ దేశ్ముఖ్, భూపాల చారి, వెంకటేష్ గుప్త, వంశీ కృష్ణ, చెట్ల వెంకటేష్, మోటె శ్రీను, మల్చలం మురళి, హరి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... దాదాపు 90 సంవత్సరాల సుధీర్ఘ పోరాటం తర్వాత ఆగస్టు 15 1947 న భారతదేశానికి స్వాతంత్రం లభించి, భారతీయులందరూ సంబరాలు జరుపుకుంటుంటే తెలంగాణ చరిత్రలో చెరపలేని రక్తపు మరక రజాకార్ల దురాగతమని అన్నారు. తెలంగాణ మహిళలు, ప్రజలపై విచక్షణారాహిత్యంగా దాడులు జరిపారని, పేద ప్రజల సంపదను దోచుకుంటున్న సందర్భాలను రజాకార్ సినిమాలో కళ్ళకు కట్టినట్టు చూపించారాని అన్నారు. నిజాం నిరంకుశంత్వ రజాకార్లు పాకిస్తాన్ ముస్లింలతో కలిసి తెలంగాణను మొత్తం ముస్లింలుగా మార్చాలకున్న సందర్భంలో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బంధగి, రామ్ చందర్ లాంటి ఎంతో మంది పోరాటయోధులు అమరులయ్యారని, పోరాట యోధుల చరిత్ర తెలుసుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలో ఆపరేషన్ నిర్వహించి నిజం మెడలు వంచి 1948 సెప్టెంబర్ 17 న హైద్రాబాద్ సంస్థానంకు విముక్తి లభించింది అని అన్నారు

ఆ పోరాట స్ఫూర్తియే తెలంగాణా ఏర్పాటుకు కారణమని అన్నారు.

భవిష్యత్ తరాలకు కూడ తెలంగాణా గడ్డకు పోరాట స్ఫూర్తి ఉంది అని తెలియజేయడమే ఈ సినిమా యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.



గత కాంగ్రేస్ ,కెసిఆర్ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ప్రభుత్వం చరిత్ర ను వక్రీకరించాయని, రజాకార్ల దురాగతాలను నేటి యువత కు తెలియకుండా చేశాయని అన్నారు. ప్రతీ ఒక్క హిందువు చూడాల్సిన సినిమా అని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చింది భారతీయ జనత పార్టీ అని, అదేవిదంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించడం అభినందనీయం అని అన్నారు.

నేటి యువత చరిత్ర ను తెలుసుకోవాలని, అమరవీరులను స్మరించుకోవాలని అన్నారు. అదేవిదంగా రజాకార్ సినిమా డైరెక్టర్ యాట సత్యనారాయణకి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగాఅందే బాబయ్య మాట్లాడుతూ.. ఆనాడు తెలంగాణ విమోచనం కోసం అసువులు బాసిన వీరుల త్యాగం మరువలేనిదని అన్నారు.

రజాకార్లు హిందూ మహిళలపై చేసిన దాడులను, ఆకృత్యలను రజాకార్ సినిమా లో కళ్ళకు కట్టినట్టు చూపించారని, ప్రతీ ఒక్క హిందువు చూడాలని, చరిత్ర ను తెలుసుకోవాలని అన్నారు.

అదేవిదంగా సెప్టెంబర్ 17 న తెలంగాణా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొడల వెంకటేష్ యాదవ్, మంగలి రమేష్, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి,నిరుపేదల పెన్నిధి కట్కూరి సందీప్ .

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పేద ప్రజలను అభివృద్దే లక్ష్యంగా గత 23 సంవత్సరాలుగా సబ్బండ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్న సేవ మూర్తి.

లోకల్ స్థానికుడు దళితుల ముద్దు బిడ్డ మాదిగ వర్గానికి చెందిన పేదింటి పెన్నిధి, జ్ఞాన సంపన్నుడూ,

కట్కూరి సందీప్ ,కాబోయే పెద్దపల్లి ఎంపీ అంటున్న స్థానిక ప్రజలు .

పల్లె వాణి ప్రతినిధి ఘట్కేసర్.

పెద్దపల్లి జిల్లా పార్లమెంటు నియోజక వర్గం సబ్బండ వర్గాల ప్రజల కోసం నిత్యం ప్రజల మధ్యనే పనిచేస్తూ..! ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి కట్కూరి సందీప్.సబ్బండ వర్గాల ప్రజలకు అభివృద్ధి చేయాలనే ఒక మంచి ఆలోచనతోనే పార్లమెంటు ఏడు నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సహాయం చేస్తూ, అందుబాటులో ఉండే వ్యక్తి పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ స్థానికుడు ,దళితుల బిడ్డ మాదిగ వర్గానికి చెందిన పేదింటి పెన్నిధి నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్న మహారాజు ,బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని సేవా కార్యక్రమాలు చేస్తూ,ప్రజల మధ్యనే నిత్యం ఉంటూ అభివృద్ధి బాటలో నడిపించాలనే ఆలోచనతో సబ్బండ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పైన నిరంతరం విశ్వాసంగా పని చేయాలనే భావా జాలంతో ప్రజల మధ్యలో ఉంటున్న పెద్దపల్లి స్థానికుడు కట్కూరి సందీప్.

ఇండిపెండెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి ఎంపీగా పోటీ చేయబోతున్న కట్కూరి సందీప్ ను భారీ మెజార్టీతో పెద్దపల్లి ప్రాంత ప్రజలు దీవించి ఆశీర్వదించి ,ఆదరించి గెలిపించాలని కటుకూరు సందీప్ అభిమానులు కోరారు.

పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలకు రుణపడి ఉంటానని, తను గెలిచాక వారి రుణాన్ని తప్పకుండా తీసుకుంటానని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ, పేద ప్రజలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని గత 23 సంవత్సరాల నుండి ప్రజలకు మంచి చేయాలని ఆలోచనతో సబ్బండ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా వారికి సేవా



కార్యక్రమాలు చేస్తున్న సందీప్ అనే తనని మన పార్లమెంటు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని, పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు చేతులు జోడించి కోరుకున్నారు. ఈ పెద్దపల్లి గడ్డమీద పుట్టినందుకు రుణాన్ని తీసుకునే అవకాశాన్ని కల్పించాలని పెద్దపల్లి పార్లమెంటు ఓటర్ మహాశయులకు చేతులెత్తి మొక్కుతున్నానని, కట్కూరి సందీప్ స్థానిక ఓటర్లను వారి యొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుకున్నారు. స్థానిక ఓటర్లు తప్పకుండా స్వతంత్ర అభ్యర్థి కట్కూరి సందీప్ నే గెలిపించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తప్పకుండా అత్యధిక మెజారిటీతో కట్కూరి సందీప్ గెలుస్తారన్న నమ్మకాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారు.

# ఫాసిస్టు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

ప్రజా గొంతుక న్యూస్ /ప్రతినిధి ఇరుగు పుల్లారావు

భారత స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా 23 సంవత్సరాల వయసులో భగత్ సింగ్ పోరాడిన పోరాట స్ఫూర్తిని వారసత్వంగా పుణికి పుచ్చుకొని నేడు దేశంలో మతోన్మాదాన్ని, ఫాసిస్టు విధానాలను అనుసరిస్తూ, మతం పేరుతో రాజకీయం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. వారం రోజులుగా రఘునాథపాలెం మండలం రాంక్యాతండా గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడల ముగింపు సందర్భంగా శనివారం రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మోడీ ప్రభుత్వం మతాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించుకొని ఓట్లు దండుకోవాలని చూస్తున్నాడని, మతప్రాతిపదికన ప్రజలను విడదీసి దేవుడిని, గుడిని దానికి ఒక సాధనంగా ఉపయోగించుకోవడం రాజ్యాంగ విరుద్ధమైనదని, దీన్ని ఎన్నికల కమిషన్ సైతం అడ్డుకోలేకపోవడం శోచనీయమన్నారు. బిజెపి అధికారానికి వచ్చిన పదేళ్ల కాలంలో దేశంలో మైనారిటీలపై హింస, దౌర్జన్యం, దాడులు మరింత పెరిగాయి అన్నారు. అనేక రాష్ట్రాల్లో మైనార్టీలపై దాడులకు తెగబడ్డారని, మైనారిటీల దేవాలయాలైన చర్చిలు, మసీదులపై కాషాయ జెండాలను ఎగురవేశారని ఇది రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధమైన, వ్యతిరేకమైన చర్య. ఈ దాడులను ప్రభుత్వ అధికారులు, పోలీసుల పర్యవేక్షణలోనే, వారి సాక్షిగానే ఈ ఘోరాలు జరిగాయని అనేక నివేదికలో వెల్లడిస్తున్నాయన్నారు, అందులో భాగంగానే మోడీ ప్రభుత్వం రాముని పేరుతో రాజకీయం కొనసాగిస్తుందని, ఆలయ నిర్మాణం పూర్తికాకుండానే హడావిడిగా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పూర్తి చేశాడు ,దానిని ప్రతిష్ట కే పరిమితం కాకుండా ఇంకా కొనసాగించదల్చుకొని ఎన్నికల వరకు ఆ వాడి వేడి తగ్గకుండా చేసుకునేందుకు ప్రత్యేకంగా అయోధ్యకు 200 రైళ్ళను కేటాయించాడు. దేశంలోని 66 పట్టణాల నుండి అవి బయలుదేరే ప్రణాళిక 100 రోజులు ఎన్నికలు జరిగే వరకు కొనసాగిస్తూ, తన పాలనపై ప్రజా వ్యతిరేకతను దృష్టి మళ్లించడం కోసమే ఈతంతు అన్నారు. బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు ,మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా



భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని,సబ్ కా సాత్, సబ్ కా వికాస్, బేటి బచావో ఇలా చాలా చాలా చెప్పి ఆచరణలో అన్నింటిలోను వ్యతిరేక దిశలో పయనిస్తోందన్నారు.ఆర్థిక అసమానత లలో భారతదేశం అగ్రస్థానంలో ఉందన్నారు. భారతదేశంలో రోజు రోజుకి అసమానతలు, దారిద్ర్యం ,నిరుద్యోగం పెరుగుతుందన్నారు.దీనినుండి ప్రజలదృష్టి మార్చడానికి రామమందిరం అంశాన్ని మోడీ ముందుకు తెచ్చారు. మోడీ చేస్తున్న ఈ మోసాన్ని కుట్రను ప్రజలు అర్థం చేసుకొని బిజెపి ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు జీ రామయ్య, ఆవుల అశోక్, సిహెచ్ శిరోమణి,టి ఝాన్సీ, కే శ్రీనివాస్,దేవ్లా,కే లక్ష్మణ్, ధరావత్ లక్ష్మణ్, కే పాపారావు, రాకేష్, ప్రేమ్ సింగ్, ఇస్లావత్ స్వాతి,ఈ. రమేష్,జె.సునీల్ తదితరులు ప్రసంగించారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన విజేతలకు జేవిడి సంస్థ అధినేత కుంచపు రాంబాబు, సైదులు బహుమతులను అందజేశారు. ముందుగా గ్రామంలో డబ్బు దళాలు ,కోలాట బృందాలుతో ప్రదర్శన నిర్వహించి భగత్ సింగ్ అల్లూరి విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు.

## గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న పేట భాస్కర్




ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి జాతీయ స్థాయి సామాజిక ఉద్యమనేత జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్లోగల సిటీ కల్చరల్ ఆడిటోరియంలో యూనివర్సిటీ కో- ఆర్డినేటర్,స్ఫూర్తి సర్వీసెస్ సోసైటీ ఇండియా ఎన్జీవో చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ ,తెలంగాణ పంచాయతీరాజ్ మాజీ డైరెక్టర్ డా కే యాదయ్య గౌడ్,డా ప్రతీమరాజ్ చేతుల మీదుగా పేట భాస్కర్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందని గత ముప్పై రెండు సంవత్సరాలగా చేస్తున్న అనేక సామాజిక ఉద్యమాలకు గుర్తింపుగా ఈ అవార్డును నా గుండె అరల్లో భద్రపర్చుకుంటానన్నారు. అప్పటి కరీంనగర్ ఉమ్మడి జిల్లా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా ప్రారంభమైన ప్రస్థానం అక్షర జ్ఞానమే ఆయుధమంటు ప్రజాదండోర పత్రిక సంపాదకులుగా, సామాజిక, ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్గా క్రియశీలకంగా వ్యవరించనని స్థానికంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధించడంలో ప్రధాన భూమిక పోసించిన తీరు తనను ప్రజల్లో చిరస్థాయిగా నిలుపుతుందని పేట భాస్కర్ పేర్కొన్నారు. ప్రస్తుతం రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ జాతీయ స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నందుకు గాను సోషల్ సర్వీస్ కేటాగిరిలో ఈ డాక్టరేట్ అవార్డు రావడం జీవితంలో గొప్ప అనుభూతిని,ఆనందాన్ని నింపిందని సహకరించిన మిత్రులందరికీ పేట భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మండల బీజేపీ కార్యవర్గ సమావేశం



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

ఆదివారం రోజు ఆర్యసామాజ్ ఆవరణలో మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య అధ్యక్షతన మండల బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతితులుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరిభూపాల చారి, జిలా కార్యవర్గ సభ్యులు కోనేరు శ్రీనివాస్ హాజరయ్యారు.ఈసందర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ కొలువు దీరడం ఖాయమని పాలమూరు పార్లమెంట్ స్థానాన్ని డీకే అరుణ కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారుదేశం కోసం, ధర్మం కోసం ప్రతిఒక్కరు పనిచేయాలని సూచించారు ఈ సమావేశంలో నూతన మండల ప్రధాన కార్యదర్శి గా మాగనోళ్ళ అనిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడుగా వెంకటేష్,ఉపాధ్యక్షుడుగా రాము, లను ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలో యాదయ్య, రాజు,అంజి,భీమయ్య, లింగం,వెంకటేష్,సాయి,రామ్ లక్ష్మణ్, కృష్ణయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంభావి మండలంలో అంబలి కేంద్రం ఏర్పాటు



ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/మార్చి/24:-

చిన్నంబావి మండల కేంద్రంలో కొత్త మాధవరావు ట్రస్టు చైర్మన్ కొత్త కళ్యాణ్ రావు ఆధ్వర్యంలో మండల ప్రజలకు అంబలి మరియు చలివేంద్రం ఏర్పాటు చేసి కొత్త కళ్యాణ్ రావు కుమారుడు కొత్త అనుసుజాత్, కూతురు కొత్త అనిహిత ల చేతుల మీదుగా అంబలి మరియు చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం కళ్యాణ్ రావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సంధర్బంగా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు చంద్రశేఖర్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... నిరుపేదలకు అండగా నిలిచే కొత్త కళ్యాణ్ రావు మండల ప్రజలకు ప్రజా సేవలో కొనసాగుతూ నిరుపేద విద్యార్థులకు, ఆర్థికంగా వెనకబడ్డ కుటుంబాలకు అండగా ఉంటు కే ఎం ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని గత రెండేళ్లుగా ప్రజలకు అంబలి కేంద్రం ఏర్పాటుచేసి ప్రజలకు సేవ చేస్తున్నారని, వెల్టూరు గ్రామంలో కే ఎం ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత ఫిల్టర్ వాటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పలు దేవాలయాలకు దాతగా ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తు మునుముందు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం కొత్త కళ్యాణ్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి, మిఠాయిలు పంచి అంబలి మరియు తాగునీటి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేఎంఆర్ ట్రస్ట్ సభ్యులు, మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలకు పరిహారం చెల్లించాలి

## శ్రీ శ్రీ సతీష్ నాయర్ గురు స్వామి గారి కుటుంబానికి అండగా



నర్సప్పగూడ అయ్యప్ప స్వామి భక్త బృందం

ప్రజా గొంతుక :షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురు స్వామి అకాల మరణం చెందడంతో నర్సప్పగూడ గ్రామ అయ్యప్ప స్వాములు బంటారం సుదర్శన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సతీష్ నాయర్ గురుస్వామి గారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచి నర్సప్పగూడ అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి అనుగ్రహం తోటి వారికి తోచిన సహాయాన్ని శ్రీ శ్రీ సతీష్ నాయర్ గురు స్వామి గారి కుటుంబ సభ్యులకు వారికి తోచిన సహాయం అందజేయడం జరిగింది. నర్సప్పగూడ అయ్యప్ప స్వాములకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. బంటారం సుదర్శన్ గౌడ్.వీర మల్లేష్. కావాలి మల్లేష్.నీరటి సురేందర్. కొడిచర్ల యాదయ్య. జగ్గ రాజేందర్. పి.వెంకటేష్. బి.కృష్ణయ్య. టి.శ్రీధర్. నర్సప్పగూడ అయ్యప్ప స్వామి భక్త బృందం పాల్గొన్నారు.

## దశ దిన కర్మకు హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం

హైదరాబాద్ లోని,నాగోల్,సాయినగర్ కాలనీ, శ్రీ లక్ష్మీ నిలయం నందు కీసరి పద్మమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా కీసరి రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి, మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,చంద్రశేఖర్ యాదవ్, షేక్ ముస్తాఫ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే.





ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

తెలంగాణలో దక్షిణ కాశిగా ప్రసిద్ధి పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరీ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు .అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామీ వారి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నామన్నారు.

## ఎండిన పంటలకు పరిహారం చెల్లించాలి

౹ కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎం.అరుణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రాష్ట్రంలో సాగునీరందక లక్షలాది ఎకరాల్లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని, ఆదుకోవాల్సినే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం రాజకీయాలపై మాత్రమే దృష్టిపెట్టారని కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎం.అరుణ విమర్శించారు. రాజకీయాలకు గేట్లు ఓపెన్ చేయడం కాదు.. రైతుల సమస్యలు వినేందుకు పొలాల్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పర్యటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు 180మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడినట్లు ఆమె తెలిపారు.

రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ప్రకటించాలని అన్నారు. ఎకరానికి రూ.25వేల పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ పంటలకు జరుగుతున్న నష్టంపై మహిళా రైతులను అడిగి తెలుసుకున్నారు. గతంలో సాగునీటి ఇబ్బందులు లేవన్న విషయాన్ని ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎం.అరుణ రైతులకు గుర్తు చేస్తూనే.. ప్రస్తుత ఎమ్మెల్యేను సాగునీటి సరఫరాపై నిలదీయాలని రైతులకు సూచించడం గమనార్హం.

బావుల్లో లేవు...బోర్లలో కూడా లేవు

కాలువల్లో నీళ్లు రాక బోర్లకు నీళ్లు అందడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని ఆమె అన్నారు.నీళ్లు లేక ఎండిపోయిన పంటలను చూసి పలువురు రైతులు కన్నీళ్లు పెడుతున్నారని అన్నారు. మూడు నెలల్లో శివశంకర్ అనే రైతు 6 బోర్లు, సత్యమ్మ 4 బోర్లు, నర్సింహ 3 బోర్లు, జంకు 9 బోర్లు, లక్ష్మి 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు పడలేదని వివరించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల బాధలను చూస్తుంటే గుండె కదిలిపోతోందని అన్నారు. నీటి నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. ఒక్కోరైతు నాలుగైదు బోర్లు వేసి అప్పుల పాలయ్యారని అన్నారు. గోదావరి నదిలో నీళ్లు ఉన్నప్పటీ ప్రభుత్వం రైతులకు అందించలేక చేతులెత్తేసిందని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదు. రైతులను, రైతు కూలీలను, కౌలు రైతులను మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు రైతులకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపిందని అన్నారు. డిసెంబర్ 9న 2 లక్షల మాఫీ చేస్తామని హామీ ఇచ్చి వంద రోజులు దాటినా నెరవేర్చలేదని అన్నారు.

రైతుబంధు కింద 15 వేలు ఇస్తామని మోసం చేసింద్రు. గతంలో మేమిచ్చిన పది వేలు కూడా ఇవ్వడం లేదని, కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని మోసం చేశారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలువకు పుష్కలంగా నీళ్లు వచ్చినయి. రైతులు రెండు పంటలు పండించుకుని సంతోషంగా ఉండేవారని, బంగారు పంటలు పండేవని, కాంగ్రెస్ వచ్చాక నీళ్లు లేవు, కరెంటు లేదు. మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు



కాలిపోతున్నాయని అన్నారు. కేసీఆర్ రైతు బిడ్డ కనుక రైతుల కోసం తండ్లాడిండు. సకాలంలో ఎరువులు, విత్తనాలు, కరెంటు, నీళ్లు ఇప్పించిండు. రైతుబంధు, రైతు బీమాతో రైతులకు ఆదుకున్నాడని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. వడగండ్ల వానలో లక్షలాది ఎకరాల్లో పంటనష్టం జరిగిందన్నారు. అయినా ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు ఏమాత్రం పట్టడం లేదని అన్నారు. 180 మంది రైతులు చనిపోతే ఒక్క మంత్రి కూడా ఒక్క రైతు కుటుంబాన్ని పరామర్శించిన పాపాన పోలేదని తెలిపారు. ముఖ్యమంత్రి మా ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి వాళ్లింటికి వెళ్తున్నాడని విమర్శించారు. రైతులు చచ్చిపోతుంటే మాత్రం పరామర్శించడానికి వెళ్లడం లేదని, ధైర్యం చెప్పడం లేదని అన్నారు. పొలాలను కాపాడి నీళ్లివ్వమంటే చీమ కుట్టినట్టయినా లేదన్నారు. కేసీఆర్ హయాంలో ఎక్కడా ఈ పరిస్థితి కనిపించలేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఊరికి వంద బోర్లు వేస్తున్నారని అన్నారు. గేట్లు తెరవాల్సింది రాజకీయ పార్టీల కోసం కాదు. రైతు కోసం గేట్లు తెరువు. సీఎం, మంత్రులు హైదరాబాద్‌లో రాజకీయాలు మాని వ్యవసాయ క్షేత్రాలకు వచ్చి రైతులకు ఆత్మవిశ్వాసం కల్పించాలని సీఎంను ఉద్దేశించి అన్నారు. నీళ్లందించడం విఫలమైన ప్రభుత్వం రైతుకు వెంటనే ఎకరానికి 25 వేల నష్ట పరిహారం చెల్లించాలన్నారు. కాంగ్రెస్ హామీ ప్రకారం వడ్లకు 500 బోనస్ ఇచ్చి కొనాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బోనస్ ఇవ్వకుండా పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్‌కు లేదని అన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు వాళ్లు త్వరలోనే ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే భారీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం. అవసరమైతే రైతులతో చలో సెక్రటేరియట్ కు పిలుపునిస్తామని కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎం.అరుణ అన్నారు.

## ప్రపంచ కబడ్డీ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులను సన్మానించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్





ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం /హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా ఆకాంక్ష ప్లేవే స్కూల్లో అనుముల మండల జాతీయ స్థాయి క్రీడాకారులైన ఎస్ కె అయేషా ఎండి ఆపషా ఆవుల కార్తీక్ వీరిని ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వీరిని ఘనంగా సన్మానించారు అదేవిధంగా మన నియోజకవర్గంలో కబడ్డీ క్రీడాకారులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులను క్రీడల్లో మరియు విద్యలో కూడా బాగా రాణించాలని మన జిల్లాకు మన రాష్ట్రానికి మన దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో అనేకమంది క్రీడాకారులు రైల్వే పోలీస్ బ్యాంక్ లలో వ్యాయామ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు అయినటువంటి ఎడవల్లి రాంబాబు , చనగల ఎల్లయ్య ,పి ఈ టి లు కాకునూరి రమేష్ గౌడ్ , అనుముల మండల వ్యాయామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శివాజీ ,మంగ్య నాయక్ , కబడ్డీ కోచ్ ఎండి అన్వర్, పి ఈ టి లు అనిల్ లింగస్వామి, సతీష్ ,రాము ,నరేష్, రాజేష్, ఏ కే ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ సతీష్ నాయర్ గురు స్వామి గారి కుటుంబానికి అండగా



నర్సప్పగూడ అయ్యప్ప స్వామి భక్త బృందం

గొంతుక :షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురు స్వామి అకాల మరణం చెందడంతో నర్సప్పగూడ గ్రామ అయ్యప్ప స్వాములు బంటారం సుదర్శన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సతీష్ నాయర్ గురుస్వామి గారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచి నర్సప్పగూడ అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి అనుగ్రహం తోటి వారికి తోచిన సహాయాన్ని శ్రీ శ్రీ సతీష్ నాయర్ గురు స్వామి గారి కుటుంబ సభ్యులకు వారికి తోచిన సహాయం అందజేయడం జరిగింది. నర్సప్పగూడ అయ్యప్ప స్వాములకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. బంటారం సుదర్శన్ గౌడ్.వీర మల్లేష్. కావాలి మల్లేష్.నీరటి సురేందర్. కొడిచర్ల యాదయ్య. జగ్గ రాజేందర్. పి.వెంకటేష్. బి.కృష్ణయ్య. టి.శ్రీధర్. నర్సప్పగూడ అయ్యప్ప స్వామి భక్త బృందం పాల్గొన్నారు.

## అపరమేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమాన సంఘం నేలకొండపల్లి మండల కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



వివరాల్లోకెళితే ఆదివారం నాడు నేలకొండపల్లిలో అపర మేధావి గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమాన సంఘం నేలకొండపల్లి మండల కమిటీ ఎన్నిక జరిగింది. నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షులుగా మేకల వెంకటేశ్వర్లు నాయుడు, ఉపాధ్యక్షులుగా తునికిపాటి లక్షణాచారి, ప్రధాన కార్యదర్శిగా కొదుమూరి నరేష్, సంయుక్త కార్యదర్శిగా భూక్య ఉపేందర్ నాయక్, కోశాధికారిగా పెదపాక జీవన్ బాబు, ప్రచారకార్యదర్శిగా దుద్దెల రాంబాబు, సలహాదారులుగా షేక్ నాగుల్ మీరా, మాతంగి రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా పెదపాక క్రాంతికుమార్, గోపు నరేష్, అయితనబోయిన గంగయ్య ఎన్నికయ్యారు. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం పేద పిల్లల విద్యాభివృద్ధి. ఈ కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అవుట మధు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముప్పిడి రమేష్, సలహాదారులు పసుమర్తి గురునాథం , వీరబాబు, ఉత్తమ సామజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే 5.ఉద్యోగుల క్రికెట్ పోటీలు ప్రారంభించిన శ్రీరాంపూర్ జీఎం ఎం సంజీవరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్

.మంచిర్యాల జిల్లా ఆదివారం శ్రీరాంపూర్ ఏరియా కృష్ణ కాలనీ శాంతి స్టేడియం సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నెలబోయిన కుమార్ ఆధ్వర్యంలో ఆర్కే 5 గని ఉద్యోగులకు క్రికెట్ పోటీలు, శ్రీరాంపూర్ జీఎం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ పోటీలోఐదు జట్లు పాల్గొన్నాయి, విన్నర్ గా బి రిలే జట్టు రన్నర్ గా ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ విజేతలుగా నిలిచినారు గెలిచిన వారికి ట్రోఫీ అందజేసినారు క్రీడలు మానసిక ఉల్లాసానికి క్రీడలు.ఎంతో ఉపయోగపడతాయని గెలుపు ఓటములతో.సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో పాజిటివ్ గా తీసుకోవాలని జీఎం క్రీడాకారులకి. సూచించారుఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జి యం సంజీవ రెడ్డి, ఏజెంట్ ఎ వి రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్,ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ట్రేడ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం

## కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

## బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బందయ్య



ప్రజాగొంతుక,చౌడాపూర్:
చౌడాపూర్ మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షులు బందయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సీనియర్ నాయకుడు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడాపూర్ మండల ఇన్చార్జి గణపురం వెంకటయ్య పాల్గొన్ని,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బూత్ కమిటీ పూర్తి చేసి,ప్రతి బూత్ లో కార్యకర్తలు కష్టపడి పని చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వచ్చే విధంగా పనిచేయాలని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా పంపించాల్సిందిగా కోరారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల గురించి కార్యకర్తలకు సూచన చేసి ప్రతి కార్యకర్త అప్ కీ బార్ మోదీ సర్కార్ నినాదంతో,ప్రతి బూత్ కార్యకర్తలు పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బందయ్య,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్,రామాంజనేయులు,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిన్న మల్లికార్జున్,కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య,సీనియర్ నాయకులు పురుషోత్తం,జనార్ధన్,ఓబిసి మోర్చా అధ్యక్షులు వెంకటేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్,యువమోర్చా మండల అధ్యక్షులు శరత్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు పాండు నాయక్,బూత్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,నరేష్,శ్రీను,రాము, శివకుమార్,సంతోష్,చెన్నప్ప, నర్సింలు,రవి,చెన్నయ్య, ప్రసాద్,రామకృష్ణ,బీజేపీ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగా వైభవంగా కంగ్టి లిటిల్ స్టార్ పాఠశాల యందు 11వ వార్షికోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ కంగ్టి మార్చి 24
నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని స్థానిక లిటిల్ స్టార్ పాఠశాల యాజమానుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంగ్టి , సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, స్వహస్తములచే జ్యోతి ప్రజ్వలన గావించి లిటిల్ స్టార్ పాఠశాల,11వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని గ్రామ పెద్ద మనుసులు ప్రముఖులతో పాఠశాల యజమానులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ రెడ్డి. మాట్లాడుతూ ఈ కాలం టెక్నాలజీ కాలం అయినప్పటికీ ఒకటవ తరగతి నుంచి తక్కువకు తక్కువ 11వ తరగతి వరకు గాను విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు స్మార్ట్ ఫోన్ల నుంచి, దూరంగా ఉంచడం విద్యను అభ్యసించే విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల మొదటి బాధ్యత అని అన్నారు. పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు గాని, కాలేజీలో విద్యను అభ్యాసించే విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల కాలేజీ, నిర్దిష్ట సమయానికి వెళుతున్నారా. లేదా,అనే విషయంపై దృష్టిని సారించాలని విద్యార్థుల సంరక్షకులకు దిశ నిర్దేశం చేశారు. విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థిలు, చెడు వ్యసనాల బారిన పడకుండా అధ్యాపకులు బోధించిన బోధనలను ఎప్పటికప్పుడు తూచా తప్పకుండా రాసుకోవడం, చదువుకోవడం, అలవాటుగా మార్చుకున్నట్లయితే కనివిని ఎరగని, ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించి విద్యను అభ్యసించిన పాఠశాలను, విద్యను బోధించిన అధ్యాపకులను తమ తల్లిదండ్రులకు, తమ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టిన వారవుతారని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులు, భారతదేశ, తెలంగాణ రాష్ట్ర, సంస్కృతి సాంప్రదాయాలను తమ కళా నైపుణ్యాన్ని, ఆట పాటలతో, నృత్య ప్రదర్శనతో, పాఠశాల 11వ వార్షికోత్సవానికి విచ్చేసిన గ్రామ పదాధికారులకు వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులకు, సంరక్షకులకు,కళా నైపుణ్య నాట్య, నృత్య ప్రదర్శనతో, మంత్రముగ్ధులను చేసి అలరించారు. అనంతరం లిటిల్ స్టార్ పాఠశాల,కరస్పాండెంట్ చంద్రకాంత్ గౌడ్, మాట్లాడుతూ మా పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల చదువుతోపాటు, దేశ,రాష్ట్ర పాటు, క్రమశిక్షణను, ఆట సంస్కృతి సాంప్రదాయాలతో పాటలను, బోధించి వారిలో కళా నైపుణ్యాన్ని,వారిలోని మేధాశక్తిని, వారిని తెలియపరిచే దిశగా, సర్వసభ్య సమాజంలో తాను జీవిస్తూ,తమ సాటివారిని జీవింప చేసే విధంగా ఆత్మస్థైర్యాన్ని, కల్పిస్తూ నేటి సమాజంలో ఆన్లైన్, మోసాల నుంచి తనను తాను కాపాడుకుంటూ, తమ ఇరుగుపొరుగు వారిని ఆన్లైన్, మోసాల బారిన పడకుండా రక్షించుకునే చట్టాలను, చట్టం. విధి విధానాలను మా పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులకు, ఎప్పటికప్పుడు వారికి అర్థమయ్యే పద్ధతిలో మా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, బోధిస్తారని అన్నారు.

అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను పాఠశాల అధ్యాపకులు, చిన్నారులను అందించారు. ఈ కార్యక్రమంలో నరేష్ రావు.సుధీర్ కుమార్,అనిల్,ప్రశాంత్, జగన్, రవీందర్, తుకారం, హేమలత, స్వాతి, మౌనిక, పాఠశాల విద్యార్థుల సంరక్షకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిని గౌరవించాలి

## – మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్



ప్రజా గొంతుక ఓదెల :
ఓదెల మండలం హరిపురం గ్రామంలో జాజిరి ఆట ఆడిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈరోజులలో గ్రామాలలో పెద్దగా ఈ ఆటలు పట్టించుకోవడం లేదని మన ముందు తరాల వాళ్ళకి మన సంస్కృతి సంప్రదాయాలు ఆటలు పాటలు వారికి నేర్పించాలని భారతీయ సంస్కృతిని ప్రతి ఒక్కరు గౌరవించాలని మన జాగిరి ఆటను మరిచిపోకూడదని ఉద్దేశంతో చిన్నపిల్లలు మరియు గ్రామ పెద్దలతో కలిసి మెలిసి జాగిరి ఆడడం జరిగిందని మన పల్లెలలో నిండు పున్నమి వేళలకు తొమ్మిది రోజులు ఆడి పాడి చివరి రోజున కామ దానం చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి కృష్ణస్వామి. ఈది మల్లయ్య , అమ్ముల మల్లయ్య,తొట్ల సారయ్య,మాకోటి మల్లయ్య , రాజు,అట్టపెల్లి వీరస్వామి , మాకోటి ఓదేలు గ్యారబోయినర లింగయ్య , తొట్ల శ్రీకాంత్.అట్టపెల్లి మధు , గడ్డంబన్నీ.మాటూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిగి ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

## పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)
పరిగి నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఎంతో ఆనందంగా సంతోషంతో ఈ పండుగను జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ రంగుల హెూలీ ప్రతి ఇల్లు ఆనందమయం కావాలన్నారు. హెూలీ ఆడిన తర్వాత చెరువులు, కుంటలు, వాగుల వద్దకు ఈతకు వెళ్ళద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సూచించారు.

# సీతారాముల కల్యాణోత్సవానికి అంకురారోపణ





ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:
పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామి వారి కళ్యాణ మహెూత్సవానికి అంకురారోపణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామి వారి తిరువారాధన, తదుపరి నిత్య హెూమం, స్వామి వారికి విశేష ప్రసాద నివేదన సమర్పించారు. అదేవిధంగా ఈరోజు పాల్గొన్న పౌర్ణమి సందర్భంగా స్వామివారి కి డోలోత్సవ వసంతోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ముత్తైదువుల చేత పసుపు కొట్టే కార్యక్రమం, శ్రీరామనవమి కళ్యాణానికి భక్తుల చేత తలంబ్రాలు కలిపే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, లక్ష్మీ పూజ నిర్వహించి, ముత్తైదువుల చేత కొట్టించిన పసుపు చూర్ణంతో మూలమూర్తులకి, ఉత్సవమూర్తులకు వసంతోత్సవ వేడుకను నిర్వహిస్తారు. స్వామి వారికి ఉపయోగించే ద్రవ్యాలతో వసంతం తయారుచేసి స్వామివారికి సంప్రోక్షణ మూలవర్ల అభిషేకం ఉత్సవ స్థాపన స్వామివారిని పెళ్ళికొడుకుగా అమ్మవారిని పెళ్లికూతురుగా అలంకారం చేస్తారు సాయంత్రం 6 గంటలకు తిరువారాధన 7 గంటలకు స్వామివారి తిరువీధి సేవ 8 గంటలకు విశేష ప్రసాద నివేదన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు స్టేషన్ కిరణ్ కుమార్ ఆచార్యులు, పొడిచేటి రామభద్రాచార్యులు, అమరవాది వెంకట్రామన్, నరసింహాచార్యులు, ఆలయ ఇంచార్జి ప్రసాద్ , ఉత్సవాల నిర్వహణ అధికారి అనిల్ కుమార్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపురం రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎంపీ రావుల



ప్రజా గొంతుక దినపత్రిక వనపర్తి జిల్లా......
వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారని మీడియా సెల్ ఇంఛార్జి నందిమల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో రావుల కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారని అశోక్ తెలిపారు . జాతర సందర్భంగా ఆలయ పూజారులను శ్రీవారి సేవకులను సితార వెంకటేష్ కళాకారులను రావుల సన్మానించారని తెలిపారు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరంగాపురం ఆలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయాలని కోరారు .భక్తులతో రావుల సరదాగా గడిపి మిఠాయిలు పంచా రని భక్తులు రావులతో సెల్ఫీలు దిగడానికి పోటీపడ్డారని అశోక్ తెలిపారు . రావుల వెంట బి ఆర్ ఎస్ నాయకులు కోళ్ల వెంకటేష్ రాజశేఖర్ ఎండి గౌస్ మాధవరెడ్డి అమరేందర్ కొత్తకోట బాలయ్య నాతమయ్య సందీప్ రెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న హెూలీ శుభాకాంక్షలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- దేశవ్యాప్తంగా హెూలీ సంబరాలు మొదలయ్యాయి. ఒక రోజు ముందుగానే ప్రజలు హెూలీ సంబరాలు షురూ చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ సంతోషంగా హెూలీ సెలబ్రేషన్స్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న హెూలీ శు భాకాంక్షలు తెలిపారు. సహజ సిద్ధమైన రంగులతో పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ హెూలీకి అందరి కుటుంబాల్లో సంతోషాలు వెల్లివిరియాలని మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు గుండా లక్ష్మీ ప్రసన్న ఆకాంక్షించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాగొంతుక : మార్చి 24: కోటపల్లి
కోటపల్లి మండల కేంద్రంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, లక్ష్మణ్ రావు, రమణ రావు, శ్రీనివాస్ శ్రీనివాస్, నీలేష్ విజయలక్ష్మి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణరావుపేట గ్రామస్తుల మంచినీటి సమస్యను తీర్చండి





ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:
మండల శివారు గ్రామపంచాయతీ అయిన నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని పవులూరిపేట గ్రామస్తులు మిషన్ భగీరథ నీళ్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్లు మరమ్మతులకు గురై త్రాగునీరు రాక గ్రామంలో ఉన్న బోర్లు కూడా సరిగ్గా పనిచేయకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ గ్రామాల్లో త్రాగునీటి సమస్య రాకూడదని కిందిస్థాయి అధికారులను ఆదేశించినా..., ఇక్కడి అధికారులు మాత్రం సమస్యను గుర్తించి, సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయట్లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలక్క, వజ్రమ్మ ,ఈశ్వర్, నరసమ్మ, సీతమ్మ, సరియెం ముత్తయ్య, లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి సి వైస్ ప్రెసిడెంట్ ను సన్మానించిన కాలనీవాసులు



ప్రజా గొంతుక న్యూస్ /మార్చి 24/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలోని కాలనీ వాసులు సింగరేణి ఎన్నికల్లో ఇటీవల విజయం సాధించిన కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి .రజాక్ ను మరియు కార్పొరేట్ నాయకుడు పీతాంబరం ను యువ నాయకుడు స్వర్ణ సునీల్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా రజాక్ కు మాట్లాడుతూ ధన్బాద్ కాలనీకి నాకు చిన్ననాటి నుంచి సంబంధాలు ఉన్నాయని, నాతో చదువుకున్న నాతోటి స్నేహితులు ఈ కాలనీలో ఉన్న ఉన్నారని ఈ కాలనీలో ఉన్న దివంగత నేత, ఐ ఎన్ టి యు సి నాయకుడు డాలయ్య నన్ను అన్ని విధాల ప్రోత్సహించేవాడని ఈ రోజున ఈ అధికారంలో ఉన్నానంటే ధన్బాద్ కాలనీవాసుల ప్రోత్సాహం ఎంతో ఉందని కాలనీలో ఉన్న సింగరేణి కార్మికులకు ఎటువంటి సమస్య ఎదురైన నేను అండగా ఉండి వారి సమస్యలకు పరిష్కారం వచ్చే దిశగా ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధన్బాద్ యూత్ పాల్గొన్నారు

# తడకల్ గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవం



మార్చి 24 ప్రజా గొంతుక న్యూస్
సంగారెడ్డి జిల్లా నూతన తడకల్ మండల కేంద్రంలో అయ్యప్ప సేవ సమితి అధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయం లో అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు , అయ్యప్ప స్వామి పూజ అనంతరం కుమ్మరి హనుమండ్లు,సిద్దుల ప్రవీణ్ కుమార్,కుమ్మరి మారుతి అధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీ సి సి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ శేఖర్ రెడ్డి , క%శీ%గ్టి మండల మాజీ ఎం పి పి పండరి నాయక్ గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తూరు గ్రామంలో ప్రారంభమైన దేవుని గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.
ములుగు మార్చి 24: ములుగు మండలంలోని కొత్తూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం దేవుని గుట్ట జాతర ఆదివారం రోజున స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవ త్సర పాల్గు న మాస శుద్ధ చతుర్దశి ఉదయం 9 గంటలకు ఆలయాన్ని శుద్ధి చేసి, వేద పండితుల మధ్య హెూమం చేసి, మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు స్వామివారి కల్యాణం మహెూత్సవము గ్రామ గ్రామస్తుల దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో పురోహి తులు శేషాచార్యులు, హరికృష్ణ ఆచార్యులు అశేష భక్త జనాల మధ్యన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ జాతర ఆదివారం నుండి మూడు రోజులపాటు జాతర సాగనుంది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పలువురు ఇతర గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను చెల్లించిన రిపోర్టర్



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం
నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి వారి యొక్క ఇంటి పన్నులు చెల్లించిన మన తెలంగాణ రిపోర్టర్ కాట్రాజ్ సైదిశ్వర్ అదేవిధంగా హాలియా మున్సిపాలిటీ ఇంటి యజమానులందరూ ఇంటి పన్ను బకాయిపై వచ్చే వడ్డీ 90 శాతం డిస్కౌంట్ ని వినియోగించుకొని హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని తెలియజేసిన చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ గౌరవ సలహాదారులు నరేందర్ రెడ్డి

# దళితులకు రెండు సీట్లు కేటాయించడం హర్షణీయం

## మాల మహానాడు రాష్ట్ర యువ నేత కుందా మల్లికార్జున్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి, నాగర్?కర్నూల్ ఎంపీ స్థానాలను దళితులకు కేటాయించడం హర్షణీయమని మాల మహానాడు రాష్ట్ర యువ నేత కుందా మల్లికార్జున్ అన్నారు.సీఎం రేవంత్?రెడ్డి, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్?గాంధీకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదివారం సంఘం ఆఫీసులో అయన మీడియాతో మాట్లాడారు. మాలలు మొదటి నుంచి కాంగ్రెస్?పార్టీ వెన్నంటే ఉన్నారని, కాంగ్రెస్?దళిత, బలహీన వర్గాల పార్టీ అని అభివర్ణించారు. కాంగ్రెస్?అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు హామీలను అమలు చేసిందని, దళిత, బలహీన వర్గాలకు16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకుందని అయన చెప్పారు.

# ఇంటి పన్ను చెల్లించిన జర్నలిస్టు సైదీశ్వర్



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం /హాలియా
నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి వారి యొక్క ఇంటి పన్నులు చెల్లించిన మన తెలంగాణ రిపోర్టర్ కాట్రాజ్ సైదిశ్వర్ అదేవిధంగా హాలియా మున్సిపాలిటీ ఇంటి యజమానులందరూ ఇంటి పన్ను బకాయిపై వచ్చే వడ్డీ 90 శాతం డిస్కౌంట్ ని వినియోగించుకొని హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని తెలియజేసిన చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ, గౌరవ సలహాదారులు నరేందర్ రెడ్డి

# వన్యప్రాణుల తండ్లాట..దాహార్తి తీర్చుకునేందుకు గ్రామాల్లోకి



**- ప్రజలపై దాడులతో ఆందోళన**
**- పొంచి ఉన్న వేటగాళ్ల ముప్పు**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అమ్రాబాద్? టైగర్? రిజర్వ్?లో వన్యప్రాణులు నీటి కోసం తండ్లాడుతున్నాయి. దంచికొడుతున్న ఎండలకు తోడు అడవిలో ఎగిసిపడుతున్న మంటలు, తగ్గిన భూగర్భ జలాల కారణంగా ఇబ్బందులు పడుతున్నాయి. గత ఏడాది అంతంతమాత్రంగా కురిసిన వర్షాలు, పెరిగిన ఉష్ణోగ్రతలతో అడవుల్లోని నీటి వనరులు ఎండిపోతున్నాయి. నీటికోసం గ్రామాలకు వస్తున్న వన్యప్రాణులు ప్రజలపై దాడికి పాల్పడి గాయపర్చడమే కాకుండా వేటగాళ్ల ఉచ్చులో చిక్కి మృత్యువాత పడుతున్నాయి. ఈ క్రమంలో వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ఫారెస్ట్ ఆఫీసర్లు రూ.78 లక్షల ఫండ్స్? అవసరమని ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. రెండేండ్లుగా కంపా నిధులు రాకపోవడంతో ఉన్న నిధులతో ఫారెస్ట్ ఆఫీసర్లు నెట్టుకొస్తున్నారు. టూరిజం ఫండ్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వన్యప్రాణుల దాహార్తి తీర్చే ప్రయత్నం చేస్తున్నా పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కావడం లేదు.

ఏటీఆర్? స్వరూపం..అమ్రాబాద్ టైగర్ రిజర్వ్(ఏటీఆర్) కోర్ ఏరియా 2166.37 చ.కిమీ, బఫర్ ఏరియా445.02చ.కిలోమీటర్లతో కలిపి 2611.4 చ. కిమీ విస్తీర్ణంతో విస్తరించి ఉంది. నేషనల్ టైగర్ కన్జర్వేటర్(ఎన్టీసీఏ) అధికారిక లెక్కల ప్రకారం 2018లో 12 పులులు, 2021లో 21, ప్రస్తుతం 32 పులులు, 176 చిరుత పులులు, 250 ఎలుగుబంట్లు, 10 వేలకు పైగా ఇతర వన్యప్రాణులు ఉన్నాయి. వీటితో పాటు వివిధ రకాల పక్షులు, సరీసృపాలు, కీటకాలు ఆయుర్వేద మొక్కలు, అరుదైన వృక్ష సంపదకు లెక్కలేదు. కృష్ణా నది సరిహద్దులో ఉండడంతో ఏటీఆర్ లోకి ఇతర ప్రాంతాల నుంచి పక్షులు, జంతువులు వలస వస్తుంటాయి. ప్రతి ఏటా వన్యప్రాణుల సంతతి గణనీయంగా అభివృద్ధి చెందుతోంది. కాగా నీటి సమస్యతో వలస వచ్చే వన్యప్రాణులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు.

అగ్నిప్రమాదాలతో తిప్పలు..

అడవిలో ఎండిన గడ్డి, రాలిన ఆకుల కారణంగా తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. పర్యాటకులు, పశువుల కాపారులు, అటవీ ఉత్పత్తుల కోసం వచ్చే వారు అడవిలో మంటలకు ప్రధాన కారణమని ఫారెస్ట్ ఆఫీసర్లు చెబుతున్నారు. అడవిలో తరచూ ఎగిసి పడే మంటలతో వన్యప్రాణులు తమ ఆవాసాలను కోల్పోతున్నాయి. మంటల నుంచి బయట పడి పరిగెత్తే క్రమంలో రాళ్లకు ఢీకొని కొయ్యలకు తగిలి వన్యప్రాణులు ప్రాణాలు పోగొట్టుకుంటుండగా, మరికొన్ని కొత్త ఆవాసంలో నీటి వనరులు దొరకక చనిపోతున్నాయి. అడవిలో నీళ్లు లేక గ్రామాల్లోకి, సమీప పంట పొలాల్లోకి రావడంతో వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. అలాగే పంటలను కాపాడుకునేందుకు కొందరు రైతులు కరెంట్ వైర్లు పెట్టడం, ఉచ్చులు బిగించడంతో వన్యప్రాణాలు చనిపోతున్నాయి.

దాహార్తి తీర్చేందుకు..

ఏటీఆర్ లో వన్యప్రాణుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతోంది. వాటి అవసరాలు తీర్చేందుకు ఫారెస్ట్ వైల్డ్ లైఫ్ మేనేజ్?మెంట్ లో భాగంగా గ్రాస్ లాండ్ మేనేజ్?మెంట్, ఫైర్ మేనేజ్ మెంట్, వాటర్ కన్జర్వేషన్, వీడ్ మేనేజ్?మెంట్, ప్లాంటేషన్, ప్రొటెక్షన్ వంటి ప్రత్యేక చర్యలు చేపడతారు. వేసవిలో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ఫారెస్ట్ ఆఫీసర్లు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ప్రజలకు అవగాహన, ఫైర్ ప్రొటెక్షన్, వాచర్ల నియామకం, శాటిలైట్ అలర్ట్ సిస్టం, నీటి వనరులపై దృష్టి పెడతారు. 1150 సాసర్ ఫిట్స్

81 చెక్ డ్యామ్ లు, చెలిమలు, పర్కులేషన్ ట్యాంక్ లు, రాక్ ఫీల్డ్ డ్యామ్, 30 సోలార్ బోర్ వెల్స్? ఉన్నాయి. వీటి నిర్మాణం, రిపేర్ల కోసం ప్రతి ఏటా రూ.కోటికి పైగా ఖర్చయ్యేది. ఇటీవల ఐసీఐసీఐ ఫౌండేషన్ వారు 5 ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకులు అందించారు. వీటి ద్వారా ఏటీఆర్ లోని కొన్ని రేంజ్ ల పరిధిలో నీటి సరఫరా చేస్తున్నారు. దీంతో ఖర్చు కొంత తగ్గింది. ప్రస్తుతం రూ.78 లక్షల వరకు అవసరం అవుతుందని ఫారెస్ట్ ఆఫీసర్లు ప్రభుత్వానికి నివేదికలు పంపించినా రెండేండ్లుగా ఫండ్స్? అందడం లేదు. ఇది వన్యప్రాణుల పాలిట శాపంగా మారుతోంది.

ఎలుగుబంటి దాడితో తీవ్రగాయాలు..

అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని జేపీ కంపెనీలో ఎలక్ట్రిక్ వైండర్ గా పని చేస్తున్న క్షత్రజ్ఞ లాల్ చంద్ పై శుక్రవారం రాత్రి ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. లాల్ చంద్ కేకలు వేయడంతో సిబ్బంది, గ్రామస్తులు ఎలుగుబంటి నుంచి అతడిని కాపాడారు. ఫారెస్ట్ సిబ్బంది ఎలుగుబంటిని సమీప అడవిలోకి తరిమారు. గాయపడ్డ అతడికి కంపెనీ డిస్పెన్సరీలో ట్రీట్?మెంట్? చేసి, మెరుగైన వైద్యం కోసం ఏపీలోని సున్నిపెంటకు తరలించారు. లాల్?చంద్?కు ఎలాంటి ప్రమాదం లేదని దోమలపెంట ఎఫ్ఆర్వో గురు ప్రసాద్ తెలిపారు.

తగిన చర్యలు తీసుకుంటాం

అడవిలో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం. సహజ నీటి వనరుల వద్ద సోలార్ పంప్ సెట్స్ ఏర్పాటు చేశాం. సాసర్ పిట్స్ రిపేర్ చేయాలని ఎఫ్ఆర్వోలకు సూచించాం. టూరిజం ఫండ్స్ తో ఏర్పాట్లు చేస్తున్నాం. వేటగాళ్ల నియంత్రణపై దృష్టి పెట్టాం. వన్యప్రాణులను వేటాడితే కఠినంగా వ్యవహరిస్తాం. వన్యప్రాణులు దాడి చేస్తే నష్ట పరిహారం అందిస్తాం.

రోహిత్ గోపిడి, డీఎఫ్వో

# ప్రజా పది సంవత్సరాలలో బీఆర్ఎస్

## ప్రభుత్వం ఒక్క కాల్వ తవ్వినా దాఖలాలు లేవు

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రు నాయక్**
**- రైతులు బాగుపడాలని కాల్వలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వం**
**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



పెద్దవంగర మార్చ్ 24(ప్రజా గొంతుక ) పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ.. ఏ ఒక్క కాల్వ కూడా తవ్విన దాఖలాలు లేవు... ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్.ఆదివారం మండలంలో ని ఆర్కే తండా పరిధిలో ని సర్పంచ్ తండా లో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ఘన్పూర్ రిజర్వాయర్ నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు.. రైతులు బాగుపడాలన్న ఉద్దేశంతోటి కాలువలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వం.. కానీ కమీషన్లకు కక్కుర్తి పడి పది సంవత్సరాల నుండి కూడా చెన్నూరు రిజర్వాయర్ ను ఓపెన్ చేయకుండా రైతులను ముంచింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆనాడు రైతులు బాగుండాలని కాలువలు తవ్వించింది కాంగ్రెస్ ప్రభుత్వమే..ఈరోజు రైతులను ఆదుకునేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు.

నోరు ఉంది కదా అని విమర్శించుకుంటు పోతే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బుద్ధి చెపుతారని అన్నారు.మూడు సార్లు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 5 సంవత్సరాలు రాష్ట్ర మంత్రి పదవి అనుభవించి పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చెయ్యలేదో చెప్పాలని డిమాండ్ చేసారు.. ఇప్పుడు ఫోటోలకు ఫోజులిస్తూ రైతుల కోసం మొసలి కన్నీరు కారవడం విడ్డురంగా ఉంది అని వాపోయారు.ఎర్రబెల్లిని ఒక్కటి అడుగుతున్న రైతులపై అంత ప్రేమ ఉంటే 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చెయ్యలేదో ప్రజాక్షేత్రంలో తెలపాలి అని డిమాండ్ చేశారు.రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అనడం దయ్యాలు వేదాలు పలికినట్టుగా ఉందని.. మీ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు ఎంత నష్టపరిహారం అందించారో తెలపాలని అన్నారు.





# భద్రాచల పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో టీ.జే.ఎం.యు కార్యవర్గ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషించే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం భద్రాచల పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు జిల్లా నూతన కార్యవర్గ స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలంఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలలకు సంబంధించి అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.భద్రాచలం జర్నలిస్టులతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును జర్నలిస్టులంతా ఘనంగా సత్కరించారు. టీజేఎంయు రాష్ట్ర అధ్యక్షులు ఐ.ప్రభాకర్ ఆధ్వర్యంలో నూత న జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా అధ్యక్షులుగా యస్.రామలింగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా. ఉపాధ్యక్షులుగా జంగాల సత్యనారాయణ.ను యస్.నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగాఎ.మురళి,కోశాధికారిగా జి.అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా పి.రవి లను ఎన్ను కున్నారు. అనంతరం టీజేఎంయు వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు ఐ.ప్రభాకరమాట్లా డుతూ.యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యూనియ న్ సభ్యులందరూ రాష్ట్ర కమిటీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సూ చించారు. అనంతరం మాజీ అధ్యక్షులను సన్మానించారు

ఈ కా ర్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. సురేష్ యాదవ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షులు వలబోజు సుదర్శనచారి, ప్రవీణ్, రంజిత్ అనంద్,యూనియన్ సభ్యులు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రిపథకాలకు ఆకర్షితులైబిజెపిపార్టీలో(100) మంది చేరిక...

**అలంపూర్,మండలబిజెపిఅధ్యక్షుడుజగన్మోహన్ రెడ్డి.**



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా. ప్రధానమంత్రిపథకాలకు ఆకర్షితులై అల్లంపూర్ మండలపరిధిలోనిభీమవరం గ్రామంప్రజలుఅలంపూర్ మండల బిజెపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిఆధ్వర్యంలో(100) మందికార్యకర్తలు భారతీయజనతాపార్టీలోచేరారు. ఈకార్యక్రమానికిజోగులాంబగద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడుఎస్.రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీలో చేరినకార్యకర్తలకుకండువా కప్పిసాదరంగాపార్టీలోకిఆహ్వానించినజిల్లాఅధ్యక్షుడురామచంద్రారెడ్డి. ఈసందర్భంగారామచంద్రరెడ్డివ ాట్లాడుతూ,నరేంద్ర మోడీ తెలంగాణ కు అంధించిన పథకాలు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, పీఎం కిసాన్, ఆయుష్మాన్ భారత్, ప్రసాద్ స్కీమ్, ఇలా ఎన్నో పథకాల గురించి చాలా చక్కగా పార్టీలో చేరినకార్యకర్తలకువివరించారు. ఈకార్యక్రమంలోబీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ శర్మ, రాజోలి మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి,బీజేవైఎం అలంపూర్ ప్రధాన కార్యదర్శి ఉట్కూరు రాఘవేంద్ర, ఎస్సీమోర్చా మండలఅధ్యక్షుడురాజేష్, మరియు కార్యకర్తలు బాబు రెడ్డి, సంజీవులు, సురేష్, రాజు కుమార్, ధనరెడ్డి, రమేష్, కేశవ్ నాయుడు, శ్రీకాంత్, లక్ష్మి నారాయణ,పవన్, కుమార్,ప్రశాంత్,మద్దిలేటి,రంగస్వామితదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా హోలీ సంబరాలు

**కామేపల్లి మండల పరిధి లోని పలు గ్రామాల్లో ఆనంద కేళి**



కామేపల్లి/ప్రజా గొంతుక న్యూస్

కామేపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో హోలీ పండుగను గ్రామస్తులు ఉత్సాహంగా జరుపుకున్నారు సాంప్రదాయ సాంస్కృతి లో భాగంగా హోళికా దహనాన్ని జరుపుకున్నారు ఐకమత్యానికి మారుపేరైన హోలీ పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని బండిపాడు గ్రామస్తులు తెలిపారు ఉదయం లేచిన కాడ నుండి సాయంత్రం ఎవరి పనులలో వాళ్ళ సమయం తీరిక లేకుండా గడుపుతున్న వారికి హోలీ పండుగ అనేది అందరి మధ్య కలయిక ఐకమత్యాన్ని పెంపొందిస్తుందని యువకులు ఈ సందర్భంగా తెలియజేస్తూ పండుగను అత్యంత ఉత్సాహంగా రంగులు చల్లుకొని ఆనందంగా పండుగను జరుపుకున్నారు

# తడకల్ గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్

సంగారెడ్డి జిల్లా నూతన తడకల్ మండల కేంద్రంలో అయ్యప్ప సేవ సమితి అధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయం లో అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా నిర్వహించారు , అయ్యప్ప స్వామి పూజ అనంతరం కుమ్మరి హనుమండ్లు,సిద్ధుల ప్రవీణ్ కుమార్,కుమ్మరి మారుతి అధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీ సి సి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ శేఖర్ రెడ్డి , క%శీ%గ్టి మండల మాజీ ఎం పి పి పండరి నాయక్, మాజీ ఎం పి టి సి బలప్ప క%శీ%గ్టి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న మల్లారెడ్డి ,యువనయకుడు కోటగిరి మనోహర్ ,వీరేశం సీనియర్ నాయకుడు పెద్ద మల్లారెడ్డి ,ఆకుల రాములు, కపార్తి వెంకటేశం గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు

**బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కల వెంకటేష్**



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం సరంపేట బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వర్కల వెంకటేష్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఆనందంగా సంతోషంతో ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ రంగుల హోలీ ప్రతి ఇల్లు ఆనందమయం కావాలని తెలిపారు.చిన్నా, పెద్ద, ఆడా, మగ తేడాలేకుండా ఉత్సాహంగా జరుపుకొనే హోలీ పండుగలో సహజమైన రంగులనే వాడాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే పల్లా

ప్రజా గొంతుక /బచ్చన్న పేట

బచ్చన్నపేట మండలకేంద్రంలోని ఎస్ వి గార్డెన్ లో జరిగిన పట్టణ అధ్యక్షులు గంధ మల్ల నరేందర్ అన్న కిష్టయ్య కూతురు దివ్య రాజు వివాహ వేడుకలో ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా నూతన వధూవరులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇర్రి రమణారెడ్డి, గంగం సతీష్ రెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్ , ఈదులకంటి ప్రతాపరెడ్డి ,గుర్రపు బాలరాజు, జిల్లా సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గకి కృతజ్ఞతలు



– మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య

హైదరాబాద్ మార్చి 24

తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానాలను మాలలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి సోనియా గాంధీ గారికి రాహుల్ గాంధీ గారికి ప్రియాంక గాంధీ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని మాల మానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య గారు తెలిపారు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు మాలలు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉన్నారని కాంగ్రెస్ దళిత బలహీన వర్గాల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన



హామీలను వంద రోజుల్లో ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం జరుగుతుందన్నారు దళిత గిరిజన బలహీన వర్గాల వారికి 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారి నీ  అభివృద్ధి చేయాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్ సి రిజల్ట్స్ స్థానా లు ఉంటే టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఏది కూడా రెండు పార్లమెంట్ సీట్లను మాలలకు కేటాయించలేదని ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే రెండు పార్లమెంటు సీట్లు పెద్దపల్లి నాగర్ కర్నూల్ కేటాయించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీ సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఎంపీ సీట్లు అడగటం సూచనయం అలాగే కాక జి వెంకటస్వామి కుటుంబం మల్లు అనంతరం కుటుంబం మీద విమర్శలు చేయడం విడ్డూరం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న వివేక్ వెంకటస్వామి గారిని మల్లు రావు గారిని విమర్శించడం తగదని అన్నారు ఈ సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూరుగుల వెంకటేశ్వర్లు గోపూజ రమేష్ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలూకా రాజేష్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండ్ల శ్రీనివాస్ గోకుల కళ్యాణ్ ఆదర్శ మోర్య గడవల రమేష్ ఖమ్మం జిల్లా నాయకులు గంజికుంట్ల వెంకన్న, పప్పుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆత్మీయ పరామర్శ పాయం వెంకటేశ్వర్లు..

మణుగూరు మార్చ్ 24

దాక్టర్ తిరుపతి రావు  కుటుంబ సభ్యులని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు:మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ సీనియర్  డాక్టర్ పల్నాటి తిరుపతి రావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఆదివారం పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు మరణించిన విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులని ప్రామర్శించారు ధైర్యం చెప్పారు వారి కుటుంబ సభ్యులతో డాక్టర్ తిరుపతిరావు తో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు తన రాజకీయ జీవితం అంతా తిరుపతి రావు గారు కళ్ళముందే ఎదిగిందని తెలిపారు డాక్టర్ తిరుపతిరావు ఎంతో ధైర్యశాలి అని తెలిపారు కుటుంబ సభ్యులకు అన్ని సమయాలలో అండగా ఉంటానని తెలిపారు పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం లోమణుగూరు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కారేపల్లిలో హోలీ సంబురాలు







కారేపల్లిమార్చ22(

హోలీ పండుగను కారేపల్లి మండలంలో ఆదివారం ఉత్సహంగా జరుపుకున్నారు. మోటర్ సైకిళ్ల పై తిరుగుతూ కేరింతలు కొడుతూ యువత అనందోత్సవాల మధ్య రంగులు పూసుకుంటూ సందడి చేశారు. మార్వడి సమాజ్ ఆధ్వర్యంలో కాముడి దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకిట్యాతండాలో తండా పెద్దలు కాముడి దాహనం నిర్వహించి నృత్యాలు చేస్తు సందడి చేశారు. తండాల్లో హోలీ ఉత్సవం కనుల విందుగా సాగింది. బంజారా మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ హోలీని జరుపుకున్నారు. చిన్నపిల్లలు సైతం హోలీలో తోటి మిత్రులపై బుక్క, నీళ్లు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు.